నవతెలంగాణ

1

మహబూబ్‌నగర్

గురువారం | నవంబర్ 21, 2024 | www.navatelangana.com

వెంటనే అనుమతులు ఇవ్వాలి

- కలెక్టర్ విజయేందిర బోయి



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

అనుమతులను నిర్దేశిత గడువులోగా మంజూరు చేయాలని కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక మండలిసమావేశం నిర్వహించారు. జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ టి.జి. ఐపాస్ ద్వారా పరిశ్రమల స్థాపనకు వివిధ శాఖల నుండి మంజూరు చేయవలసిన అనుమతులను నిబంధనల మేరకు నిర్దేశిత గడువులోగా మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. మందిరంలో పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశానికి హాజరై ఆమె మాట్లాడారు. టి ప్రైడ్ ద్వారా షెడ్యూల్డ్ కులాల వారికి ట్రాక్టర్ అండ్ ట్రైలర్ వాహ నాలు 9 మందికి ,షెడ్యూల్డ్ తెగల వారికి 8 మందికి ట్రాక్టర్ అండ్ ట్రైలర్స్ కు, టాటా ఏస్,మారుతి డిజైర్ వాహనాలకు, పెట్టుబడి సబ్సిడీ,సర్వీస్ సెక్టార్ ఒకరికి పావలా వడ్డీ మంజూరుకు కమిటీ లో ఆమోదం తెలిపారు. ఈ కార్యక్ర మంలో జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ పీ.ప్రతాప్, ఎల్.డీ.ఎం. భాస్కర్, భూగర్భ జల వనరుల శాఖ డీ.డీ.రమాదేవి, కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ ఇంజినీర్ సురేష్, మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ రఘు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు .

పొరపాట్లు లేకుండా సర్వే చేపట్టాలి : కలెక్టర్

నవ తెలంగాణ-మహమ్మదాబాద్



మండలంలో కొనసాగుతున్న సమగ్ర కుటుంబ సర్వేను బుధవారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆకస్మిక తనిఖీచేశారు. సామాజిక,ఆర్థిక, కుల గణన సర్వేలో పొరపాట్లులేకుండా సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. సర్వేలో తలె త్తుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వరి కొనుగోలు కేంద్రాలను సందర్శించి మాట్లాడారు. రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు.రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలు సుకు న్నారు. ధాన్యం తేమ శాతం పరీక్షించారు.17 శాతం లోపల తేమ, తాలు,మట్టి లేకుండానాణ్యతా ప్రమాణాలు ఉన్న ధాన్యం కొనుగోలు చేయాలని అన్నారు. సన్న రకం,దొడ్డు రకం వేరు వేరు గా కొనుగోలు చేయాలని అన్నారు. సన్న రకం గోనే సంచీ ని ఎర్ర రకం దారం తో, దొడ్డు రకం ధాన్యం పచ్చ దారం తో కట్టా లని అన్నారు. ప్యాడి క్లీనర్‌లను వినియోగించుకోవాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం రైతుల వివరాలు ఆన్‌లైన్ లో నమోదు చేసి 48 గంటల్లో ధాన్యం డబ్బులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

విగ్రహ ప్రతిష్ఠాపనకు రూ. 20వేల విరాళం

నవతెలంగాణ - బాలానగర్

బాలానగర్ మండలంలోని గత శనివారం జరిగిన శివలింగం ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని వెంకటచారి, శ్రీనివాసరావు పేర్కొన్నారు. బాలనగర్ మండల బీఆర్ఎస్ సీనియర్ నాయకులు , మాజీ వైస్ ఎంపీపీ వెంకటాచారి , శ్రీనివాస రావు బుధవారం దంపల్లి గ్రామానికి చెందిన శివాలయ విగ్రహ పున:ప్రతిష్టాపనకు రూ. 20,000లను అందజేశారు. గ్రామంలో అందరూ కలిసిమెలిసి ఉండాలని సూచించారు. ఇటీవల జరిగిన గ్రామ దేవాలయ సమస్యను దృష్టిలో ఉంచుకొని మరల పునరావృత్తం కాకుండా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలనగర్ మండలం సీనియర్ నాయకులు శ్రీనివాస్ రావు గోపాల్ రెడ్డి , మాజీ ఏఎంసీ డైరెక్టర్ సుదిని శివానందరెడ్డి , గణేష్ గౌడ్ ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ ఫెడరేషన్ గేమ్స్‌లో ..

సత్తాచాటిన జడ్చర్ల విద్యార్థి జీవన్

నవతెలంగాణ - జడ్చర్ల



జడ్చేర్ల ప్రభుత్వ కో ఎడ్యుకేషన్ జూనియర్ కాలేజీలో ఎంపీసీ ప్రథమ సంవత్సరం చదువు తున్న విద్యార్థి అంకురి జీవన్ , నెహ్రూ స్టేడియం వరంగల్ లో జరిగిన స్కూల్ ఫెడరేషన్ గేమ్స్‌లో పాలమూరు జిల్లా తరపున పాల్గొని, 400 మీటర్ల పరుగు పందెంలో 3 వ స్థానం, 800 మీటర్ల పరుగు పందెం లో 3 వ స్థానం సాధించారు. జీవన్ జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించి పతకాలు తీసుకు వ స్తున్న సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఉమ మహేశ్వర్ , అధ్యాపకులు రామకృష్ణ గౌడ్ , రఘురాం, అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు.

చలో ఢిల్లీ వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



నవతెలంగాణ - జడ్చర్ల

జడ్చర్ల నియోజకవర్గంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట చలో ఢిల్లీవాల్ పోస్టర్‌లను బుధవారం ఆవిష్కరించారు. తెలంగాణ గిరిజన సంఘం అధ్యక్షులు ఎం.ధర్మ నాయక్ జిల్లా కార్యదర్శి ఎస్. చందు నాయక్ , సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దీప్ల నాయక్, జగన్, శ్రీకాంత్ సంతోష్ మాజీ సర్పంచ్ మాట్లాడుతూ రోజురోజుకీ ఆదివాసి గిరిజనుల్లో పెరుగుతున్న నిరుద్యోగం, ఉద్యోగ భద్రతపై తెలంగాణ గిరిజన సంఘం అనుబంధ ఆదివాసి అధికార్ రాష్ట్రీయ మంచ్ ఆధ్వర్యంలో 2024 డిసెంబర్ 1వ తేదీన ఢిల్లీలోని హెచ్ కె ఎస్ సూర్జిత్ భవన్ లో జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భారత రాజ్యాంగం గిరిజనులకు కల్పించిన హక్కులు, చట్టాలు, రిజర్వేషన్లు దూరం చేసేందుకు కేంద్రప్రభుత్వం కుట్రలు చేస్తున్నదని ఆరోపించారు. ఆదివాసీ గిరిజన తెగల్లో నిరుద్యోగం గతంలో ఎన్నడూ లేని విధంగా గత పది ఏళ్ల కాలంలో పెరుగుతుందని అన్నారు. ప్రభుత్వరంగ సంస్థల్లో రిజర్వేషన్లు పూర్తిగా నీరుగార్చేవిధంగా ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా అమ్మేస్తుందని విమర్శించారు. గిరిజనులకు ప్రభుత్వ రంగసంస్థల్లో ఉద్యోగ అవకాశాలు పూర్తిగా తగ్గిపోయాయన్నారు. దేశంలో అన్ని ప్రభుత్వ రంగ సంస్థల్లో ఖాళీగా ఉన్న వేలాది యస్ టీ బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. గిరిజనులతో భర్తీ చేయాల్సిన పోస్టుల్లో గిరిజనేతర ఉద్యోగులతో భర్తీ చేయడం అన్యాయమని ఆరోపించారు. ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్ పద్ధతిలో భర్తీచేసి ఆదివాసి గిరిజనులకు తీరని అన్యాయం చేస్తున్నదని అన్నారు. మరోవైపు ఆదివాసి గిరిజన ఉద్యోగులకు ప్రమోషన్ లో రిజర్వేషన్లు అమలు, ఆదివాసి గిరిజన ఉద్యోగులపై వేధింపులు,ఏసీబీ దాడులతో ప్రమోషన్లకు దూరం చేస్తూ అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీటన్నిటిపై చర్చించి భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ తీసుకోవడానికి దేశవ్యాప్తంగా గిరిజన ఉద్యమ నాయకులు మేధావులు సంఘాలు సంస్థలు అన్నిటిని ఆహ్వానిస్తున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి 300 మంది ప్రతినిధులు ఈ జాతీయ సదస్సుకు హాజరవుతున్నట్లు తెలిపారు.

తప్పిపోయిన బాలుడిని..

తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు

నవతెలంగాణ - నవాబ్ పేట



మండలంలోని కాకర్ల పహాడ్ గ్రామానికి కట్ట శివగణేష్(9) తండ్రి శ్రీనివాస్ బుధవారం తప్పిపోయిన సంద ర్భంగా తల్లి తండ్రులు వెతికినా ఆచూకీ లభ్యం కాలేదని ఆందోళనకు గురవు తుండటంతో పోలీసులకు సమా చారం అందించారు. అబ్బాయి ఆచూకీ కోసం దర్యాప్తు చేసి తీగలపల్లి గ్రా మంలో ఉన్నాడని తెలిసి స్థానిక పోలీస్ కానిస్టేబుల్ భాస్కర్ అక్కడకు చేరుకుని అబ్బాయిని తల్లి తండ్రులను పోలీసు స్టేషన్‌కు పిలిపించి అప్పజెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది , కాకర్ల పహాడ్ గ్రామస్తులు ఆశన్న , మాదవులు, రాజు ఉన్నారు.

సర్వే వివరాలు జాగ్రత్తగా డేటా ఎంట్రీ చేయాలి

- కలెక్టర్ విజయేందిర బోయి

నవ తెలంగాణ - మహబూబ్ నగర్



సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలను డేటా ఎంట్రీ జాగ్రత్తగా నిర్వహించాలని కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరం లో డేటా ఎంట్రీ ఆపరేటర్‌లకు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై డిస్ట్రిక్ట్ మేనేజర్ డేటా ఎంట్రీ నిర్వహణపై శిక్షణ నిచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండల లాగిన్ లకు యూజర్ ఐ.డి.పాస్ వర్డ్‌లను ఇవ్వడం జరుగుతుందని అన్నారు.సాయంత్రం డేటా ఎంట్రీ డెమో నిర్వహించి డేటా ఎంట్రీ చేయాలని అన్నారు.గ్రామాల్లో నిర్వహించిన సర్వే వివరాలను ఎన్యుమరేటర్‌లు డేటా ఎంట్రీ చేయాలని అన్నారు. డేటా వివరాలను గోప్యతగా ఉంచాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ చంద్ర శేఖర్‌తదితరులు పాల్గొన్నారు.

పాలమూరులో.. నీలి విప్లవం

- నదులు, రిజర్వాయర్లు, చెరువుల్లో మత్స్యసంపద పుష్కలం
- ఉమ్మడి జిల్లాలో 60 వేలటన్నుల చెపల ఉత్పత్తి
- పేరెన్నికల కల్గిన బొచ్చె, కొర్రమీను, బంగారు తీగే పుష్కలం



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఉమ్మడి జిల్లాలో నీలి విప్లవం మొదలయ్యింది. ఆధునిక విధానాల ద్వారా చేప పిల్లల విత్తనాలు వాటి సంరక్షణ బాధ్యత సహకార సంఘాలు తీసుకున్న తర్వాత మత్స్య కార్మికులకు ఉపాధితో పాటు ఈ జిల్లా ప్రజలకు కల్తీలేని ఆరోగ్యదాయకమైన చేప మాంసం అందిస్తున్నారు. నదులు, రిజర్వాయర్లు, చెరువుల్లో మత్స్య సంపద అత్యధికంగా ఉత్పత్తి అయి ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేసే దశకు జిల్లా చేరుకుంది. పేరెన్నిక గల బొచ్చే, కొర్రమీను, బంగారు తీగ తదితర చేపలు ఈ జిల్లాలో ప్రతి ఏటా 60 వేల టన్నుల ఉత్పత్తితో తెలంగాణలోనే ముందు వరసలో ఉంది. మత్స్యకార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేసి వృత్తిని ఆధునీకరిస్తే... ఇంకా దిగుబడి మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని జిల్లా అధికారులు అంటున్నారు. ప్రభుత్వం ఇచ్చే చేయూతతో కార్మికులు ఆధునిక వేటను కొనసాగించాలని వారు కోరుతున్నారు. నీలి విప్లవం ద్వారా దేశంలో చేపల ఉత్పత్తి ఘననీయంగా పెరిగింది. స్థిరమైన ఆదాయాన్ని తీసుకుంటూ... బాధ్యతాయతమైన ఆహారాన్ని మత్స్యకార్మికులు ప్రజలకు అందిస్తున్నారు. అయితే చేపలను విచ్చలవిడిగా పట్టకూడదనే నిబంధనలను కార్మికులు పాటించాలి. నిరంతరం చేపల వేట చేయకూడదనే నిబంధన ఈ వృత్తిలో ఆరోగ్యదాయకమం చెప్పవచ్చు. క్రాప్ హాలి డే మాదిరిగా ఏడాదిలో కొన్ని రోజులు చేపల వేటను నిలిపేస్తే... చేపలు పెరగడంతో పాటు మత్స్యసంపద మనుగడకు ఎటువంటి ప్రమాదం ఉండదు. రాష్ట్ర ప్రభుత్వం నిషేదించిన అలవి వలల వంటివి ఉపయోగించి విచక్షణ రహితంగా అరుదైన చిన్న చేపలు పట్టడాన్ని ముందు మత్స్య కార్మికులు అరికట్టాలి. సమాచారం అందుకున్న వెంటనే అధికారులు ఆలాంటి చేపల వేటకారులపై చర్యలు తీసుకోవాలి. ఉమ్మడి మహబూబ్‌నగర్ లో ఒక్కో జిల్లాలో ఏడాదికి 12 వేల టన్నుల చొప్పున ఐదు జిల్లాలో కలిపి 60 వేల టన్నుల మత్స్య సందప ఉత్పత్తి అవుతోంది.. మన జిల్లాలో ఏడాదికి ఒక మనిషి సగటున ఆరు కిలోలకు మించి చేపలను ఆహారంగా తీసుకోడు. సాదారణంగా 12కిలోలకు పైగా తినాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఆరు లక్షల టన్నుల్లో రెండు లక్షల టన్నులు మాత్రమే ఉమ్మడి జిల్లాలో ఆహారంగా తీసుకుంటారు. మిగితా 4 లక్షల టన్నుల సంపదను ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేస్తారు. కృష్ణానది పరివాహక ప్రాంతం, వనపర్తిలో సప్తసముద్రాలు, కేఎల్ఐ, జూరాల, సరళసాగర్, కోయిల్‌సాగర్‌తో పాటు మహ బూబ్‌నగర్ నారాయణపేట జిల్లాలో 2271 చెరువులు, నాగర్‌కర్నూల్‌లో 1739 , వనపర్తిలో 1665 గద్వాల పరిధిలో చెరువులు ఉన్నాయి. బొచ్చె ,బంగారు తీగే, రౌట, కొర్రమీను, వాల్గ, దోబూచే, జల్ల, ఇసుక దొంతుడు, ఉలిచలు అనేక రకాలు మనకు అధికంగా కనిపిస్తాయి. నాగర్‌కర్నూల్ జిల్లాలో చంద్రసాగర్, వనపర్తి జిల్లాలో సరళాసాగర్, గద్వాల జిల్లాలో జమ్మిచేడ్‌ల దగ్గర చేప పిల్లల ఉత్పత్తి జరుగుతోంది. నాణ్యమైన చేపల ఉత్పత్తి ద్వారా ఆరోగ్యదాయకమైన సమాజం ఏర్పడుతుందని డాక్టర్లు సైతం చెబుతున్నారు. ఉమ్మడి జిల్లాలో 70 వేల మంది మత్స్యకార్మికులు ఉన్నారు. 800 సొసైటీలు కృష్ణానదిలో చేపలు పట్టడాఀకి లైసన్సు పొందిన వారు 4వేలకు పైగానే ఉంటారు. సంక్షేమ పథకాలను అమలు చేసి మత్స్యకార్మికులను మరింత ఆదుకోవాలని కార్మిక సంఘాలు కోరుతున్నాయి.

సంక్షేమ పథకాలు ఉపయోగించుకోవాలి..



ముందుగా మత్స్యదినోత్సవం సందర్భగా మత్స్యకార్మికులకు శుభాకాంక్షలు. తెలంగాణ ప్రభు త్వం మత్స్యకార్మికుల కోసం ఇచ్చే సంక్షేమ పథకాలను ఉపయో గించుకొని కుటుంభాలు ఆర్థి కంగా ఎదగాలి. ముఖ్యంగా వేటలో ఎవరైనా చనిపోతే వారికు టుంభాలు రోడ్డున పడకుండా రూ.5 లక్షలు ఎక్స్ గ్రేసియా అంది స్తున్నాం. చేపల విత్తనాలు మొదలు కొని వాటిని మార్కెట్‌లో అమ్మేదాక ప్రభుత్వం అంచెలచలుగా సహకారం అంది స్తోంది. ఎలాంటి కల్తీలేని చేప మాంసం ఆరోగ్యానికి శ్రేష్టం. మత్స్య కార్మికులు ప్రభుత్వం ఇచ్చే పథకాలను ఉపయోగించుకొని ఆర్థికంగా ఎదగాలి. మత్స్యకార్మికఀలు సాంకేతిక నైపుణ్యాన్ని అందిపుచ్చుకొని సంఘాలు బలోపేతం కావాలి.

- రజినీ , ఏడీ మత్స్యశాఖ , నాగర్‌కకర్నూల్ జిల్లా .

చేపమాంసం శ్రేయస్కరం..



మిగితా మాంసం కన్నా చేప మాంసం చాలా ఆరోగ్యదాయకం అని చెప్పవచ్చు. ఇందులో కొవ్వు అనేది ఉండదు. చేపల మాంసం ఎంత తిన్నా... బీపీ, షుగర్ రాదు. గుండెకు సంబందించిన జబ్బులు మన దరిదాపునకు కూడా రావు. ఇందులో విటమిన్ ఎ, విటమిన్ బీ ఉంటుంది. ఈ రెండు శరీరానికి అత్యంత అవసరం. అందుకే ఎటువంటి ఇతరేతర సమస్యలు లేని చేపలను ఆహారంగా తీసుకుంటే ఆనారోగ్య సమస్యలు ఉండవు.

- డాక్టర్ చెన్నయ్య,
అనితా కేర్‌వెల్ ఆసుపత్రి , ,నాగర్‌కర్నూల్.

రైతుల పట్ల ప్రభుత్వ వైఖరి మార్చుకోవాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు జాన్ వెస్లీ



నవ తెలంగాణ - మహబూబ్‌నగర్

కొడంగల్ నియోజకవర్గం లగచర్ల రైతుల పట్ల ప్రభుత్వం తమ వైఖరి మార్చుకోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. బుధవారం సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సమావేశానికి సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్ వెస్లీ హాజరై ప్రసంగిస్తూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అ ప్రజాస్వామిక నిరంకుశ విధానాలనే రాష్ట్ర ప్రభుత్వం కూడా అవలం బిస్తుందని, ఇందుకు నిదర్శనం కొడంగల్ నియో జకవర్గంలోని దుద్యాల మండలం లగచర్ల గ్రామంలో రైతుల పట్ల అమానుషంగా వ్యవహరించడమేనని ఆరోపించారు., రైతులను ఒప్పించి,2013 భూసేకర ణ చట్టం అమలు చేయాలని, మెప్పించి భూసేకరణ చేపట్టాలి కానీ , సంబంధం లేని రైతులపై కేసులు దాడులు రాత్రికి రాత్రే ఇళ్లపై పడి సంబంధంలేని యువతీ, యువకులను గిరిజనులను భయ భ్రాంతులకు గురి చేస్తున్నారనిఅన్నారు. ఇప్పటికే కేసులు బనా యించి చిత్రహింసలకు గురి చేస్తున్నారని, ఈ వైఖరిని సీపీఐ(ఎం) తీవ్రంగా ఖండి స్తుందన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా స్వేచ్ఛగా వారితో చర్చించి వారి భూములను సేకరించాలని అన్నారు. సీపీఐ(ఎం) రాష్ట్ర బృందం 21న లగచర్లకు వెళుతుందని ప్రభుత్వం అనుమతించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతు సంఘం ఏఐకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాగర్ మాట్లాడుతూ అన్నం పెట్టే రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు మద్దతు ధర రావడంలేదని, ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు పెంచాలని వరి, పత్తి ఇతర ధాన్యం మొ త్తం ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, ప్రభుత్వ వ్యవహారం చూస్తే కొనుగోలు పట్ల ఆసక్తి కనబడడం లేదని ,వడ్లకు తేమ ఎక్కువ ఉందని రకరకాల పేర్లు పెట్టి కొనుగోలులో నిర్లక్ష్యం, రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందని వాపోయారు. తక్షణమే లగచర్ల రైతులకు న్యాయం చేయాలని, రైతులపై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులపై దాడి ఘటనను ఖండించారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు మాట్లా డుతూ జిల్లాలో కార్మికులు కష్టజీవులు ఎదు ర్కొంటున్న సమస్యలను తీసుకొని ఉధృత పోరా టాలు నిర్వహిస్తామని, ఈనెల 26వ తారీకు జరిగే దేశవ్యాప్త నిర సన కార్యక్రమాన్ని సీపీఐ(ఎం) మద్దతు ప్రకటిస్తుందని , దాని విజయవంతానికి పార్టీ శ్రేణులు కృషి చేయాలని అన్నారు. సీపీఐ(ఎం) జిల్లా సీనియర్ నాయకులు కిల్లే గోపాల్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి, వీ.పద్మ, కడియాల మోహన్, జగన్, చంద్రకాంత్, రాజ్ కుమార్ ,ప్రశాంత్ దీప్లా నాయక్, వేణుగోపాల్ పాల్గొన్నారు .

26న కేంద్ర ప్రభుత్వం విధానాలకు వ్యతిరేకంగా ధర్నా


- ఆల్ ట్రేడ్ యూనియన్ నాయకులు



నవ తెలంగాణ - మహబూబ్‌నగర్

కేంద్ర బీజేపీ ప్రభుత్వం మోడీ అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా 26న మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆల్ ట్రేడ్ యూనియన్స్ నాయకులు వెల్లడించారు. బుధవారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో కార్మిక ,కర్షక ,రైతు, వ్యవసాయ కూలీ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా సీనియర్ నాయకులు కిల్లే గోపాల్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురు మూర్తి, టీయూసీఐ జిల్లా కార్యదర్శి సాంబ శివు డు, సీనియర్ నాయకులు వెంకటేష్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పీ సురేష్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి లక్ష్మయ్య రైతు సంఘం అమృత ఎస్టేట్ జిల్లా కార్యదర్శి అల్వాల్ రెడ్డి హాజరై ప్రసంగిస్తూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మోడీ అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాల నిరసిస్తూ దేశ వ్యాప్తంగా జరిగే జిల్లా కేంద్రాల నిరసన తెలుపుతున్నట్లు వెల్లడించారు . మహబూబ్ నగర్ జిల్లాలో తెలంగాణ చౌరస్తాలో భారీ నిరసన నిర్వహిస్తున్నామని తెలిపారు. మోడీ మూడోసారి అధికారులకు వచ్చిన తర్వాత నిరంకుశంగా, నియంతృత్వంగా కార్మిక చట్టాలను తుంగలో తొక్కడం, నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చి కనీస వేతనాల అమలు చేయకపోవడం, పని గంటలు పెంచి కార్మి కులపై భారం మోపుతున్నాడని, రైతులకు గిట్టు బాటు ధరలు కల్పించకపోగా రైతుల ఆత్మహత్యలు నివారించడం లేదని, వ్యవసాయ కూలీల ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ ,ఉపాధి కూలీ దినాలు సగానికి సగం తగ్గించాడని, ఉపాధి పనుల బడ్జెట్ పూర్తిగా తగ్గించి క్రమంగా ఉపాధి హామీని నిర్వీర్య పరుస్తున్నాడని ధ్వజమెత్తారు. కార్పొరేట్ల అనుకూలంగా చట్టాలు తీసుకొచ్చి కార్పొరేట్లకు రాయితీలు కల్పిస్తూ కార్మికులను దివాలా తీస్తున్నాడని, సంపద మొత్తం కొందరి దగ్గరకే కేంద్రీకృతమవుతుందని , సంపదపై పన్ను వేయాలని, కనీస వేతనాలు అమలుపరచాలని, రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, ఉపాధి హామీని కట్టుదిట్టంగా అమలు పరచాలని డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రంలో 26న జరిగే నిరసనల్లో పెద్ద ఎత్తున కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కూలీలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీయూసీఐ నాయ కులు గణేష్, బాలు, సీఐటీయూ నాయకులు చంద్ర కాంత్, తిరుమలయ్య, రాజకుమార్ ,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వరదగాలన్న పాల్గొన్నారు .

తహసీల్దార్‌కు వినతి



నవతెలంగాణ - నవాబ్‌పేట

పేద, మధ్యతరగతి ప్రజల కోసం రాష్ట్ర ప్రభుత్వానికి ఐదు డిమాండ్‌లతో ధర్మం సమాజ్ పార్టీ నాయకులు తహసీల్దార్ శ్రీనివాసులుకు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద మధ్య తరగతి వర్గాలైన ఎస్సీ ఎస్టీ బీసీ ఈ బీసీ ప్రజలు ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కరించాలని కోరారు. ప్రజలందరికీ కేజీ నుంచి పీజీ వరకు న్యాయమైన ఉచిత విద్యను అందించాలని, ప్రజలందరికీ నాణ్యమైన ఉచిత వైద్యం అందించి సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించి ప్రాణాలను కాపాడాలని, ప్రతి గ్రామంలో ఆధునిక హాస్పిటల్ నిర్మించాలని, ప్రజలకు వారి వారి అర్హతను బట్టి ఉపాధి చూయించాలని, చేతినిండా గౌరవప్రదమైన పనిని కల్పించాలన్నారు. అర్హులందరికీ సాగునీటి సౌకర్యంతో ఒక ఎకరం వ్యవసాయ భూమిని ఇవ్వాలని పేర్కొన్నారు. అర్హులందరికీ 200 గజాల ఇంటి స్థలంలో నాలుగు గదుల ఇల్లు నుంచి ఇ వ్వాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నవాబ్ పేట మండలఅధ్యక్షులు డప్పు ప్రసాద్ మహారాజ్, కరుణాకర్, శ్రీనివాసులు, గోపాల్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

శివాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే, ఎంపీ

నవతెలంగాణ - బాలానగర్



జడ్చర్ల నియోజకవర్గం బాలానగర్ మండలంలోని మొదం పల్లిలో ఇలాంటి సంఘటనలు మరో గ్రామంలో జరగ కుండా పకడ్బందీగా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి పోలీసులను ఆదేశించారు. ఏ గ్రామంలో నైనా ఇకపై ఇలాంటి సంఘటనలకు పాల్పడితే వారి పై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. గ్రామాలలోనీ దేవాలయాలపై ఇలాంటి సంఘటన జరగడం బాధాకరమని అన్నారు. ఈ సంఘటనకు కారకులైన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గత ఎలక్షన్లో ఇచ్చిన మాట ప్రకారం మీ గ్రామంలోని దేవాలయానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తానని అన్నారు. గ్రామంలోని ప్రజలంతా పార్టీలకు అతీతంగా ఐక్యమత్యంతో ఉండి గ్రామాభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ గుడిని సందర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు మామిడిగుట్ట శంకర్ నాయక్, ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ తిరుపతి, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, కేఎస్ఆర్ వెంకటరెడ్డి , దత్తాత్రేయ, గ్రామ పెద్దలు , మండల నాయకులు ఉన్నారు.

ఆడబిడ్డ పెండ్లికి ఆర్థికసాయం

నవతెలంగాణ - రాజాపూర్

రాజాపూర్ మండలంలోని గుండ్లపోట్లపల్లి గ్రామానికి చెందిన పోలేమోని వెంకటయ్య కుమార్తె స్వాతి వివాహానికి రూ.10,000ల ఆర్థిక సహాయం బీఆర్ఎస్ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు దార రమేష్, రాజాపూర్ మండల బీఆర్ఎస్ సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి మాడేమోని శ్రీను, దార నాగరాజు, బ్రహ్మచారి, బాలస్వామి, గోపాల్, మల్లేష్, గ్రామస్తులు, నాయకులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం ..

రాజాపూర్ మండలం మల్లేపల్లి గ్రామం సోమ్లా తండాలో. పాత్లవత్ హీర్యా (49) ప్రమాదవశాత్తు మరణించారు. ఈ విషయాన్ని గ్రామస్తులు ద్వారా లింగారెడ్డికి తెలియజేశారు. ఆయనే వెంటనే స్పందించి సంతాపం ప్రకటించి, అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ. 5000లు అందించారు. ఈ కార్యక్రమంలో సతీష్ రాథోడ్,సుమన్ నాయక్,లక్ష్మన్ నాయక్, కిషన్ నాయక్, హరి నాయక్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో..

పారిశ్రామికవేత్త కట్టా సంతోష్‌కుమార్

రాజాపూర్ మండలం తిర్మలాపూర్ గ్రామానికి చెందిన చుక్క యాదయ్య కుమార్తె వివాహ వేడుకల్లో యువ పారిశ్రామికవేత్త కట్టా సంతోష్‌కుమార్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వాదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చుక్క రామచంద్రయ్య, బీఆర్ఎస్ మండల నాయకులు చుక్క మల్లయ్య, యువ నాయకులు చుక్క మల్లేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

సత్యనారాయణస్వామి వ్రతంలో.. అభిమన్యు రెడ్డి

కార్తీకమాసం పురస్కరించుకొని రాజాపూర్ మండల్ చోక్కంపేట్ గ్రామంలో పురుగుల రాజు నివాసంలో ఏర్పాటు చేసిన సత్యనారాయణ స్వామి వ్రతంలో బీఆర్ఎస్ యువనేత చించోడ్ అభిమన్యురెడ్డి, మాజీ సర్పంచులు , బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

23 నుంచి 30వరకు..

తీగలపల్లిలో కేంద్ర సర్వీసుల అధికారుల అధ్యయనం

నవతెలంగాణ - నవాబ్ పేట

మండలంలోని తీగలపల్లి గ్రామంలో ఈ నెల 23వ తేదీ నుంచి 30 వ తేదీ వరకు కేంద్ర సర్వీసుల అధికారులు గ్రామంలోని పలు రకాల అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలను సద్వినియోగం ప్రజల ఆర్థిక పరమైన స్థితి జీవన విధానాన్ని సంబంధించిన విషయాలు అధ్యయనం చేస్తారని ఎంపీడీవో జయరాం నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా కేంద్ర సర్వీసుల అధికారులు కంబాలే శరణ్ గోపినాథ్ ఐపీఎస్, కూమార్ సుభాన్ ఐఎఫ్ఎస్, సౌమ్య మిశ్రా ఐఎస్-ఎస్,విశాఖ గుప్తా ఐఈఎస్, అశుతోష్ గుప్త ఐపీ,టీఏపీ తదితర కేంద్ర సర్వీసుల అధికారులు గ్రామంలో పర్యటిస్తారని అన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలి

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి అల్లే శ్రీనివాసులు



నవతెలంగాణ-పెబ్బేరు

ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖా ధికారి అల్లే శ్రీనివాసులు వైద్యులకు సూచించారు. బుధవారం ఆయన పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి జనరల్ ఓపీ, డెలివరీ, ఇన్ పేషెంట్, హాజరు రిజిస్టర్లు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో స్టాఫ్ తక్కువగా ఉన్నారని త్వరలో నియమిస్తామన్నారు. అనంతరం ఆరోగ్య ఉపకేంద్రాన్ని సందర్శించి వ్యాక్సిన్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మా ట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఐదు సంవత్సరాలు పిల్లలం దరికీ వ్యాధి నిరోధక టీకాలు వేయాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఆస్పత్రి ఆవరణ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి శ్రీహరినాథ్ రెడ్డి, పల్లెదవాఖన డాక్టర్ చంద్రశేఖర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్యుమరేటర్‌కు వివరాలు తెలిపిన కలెక్టర్

నవతెలంగాణ-వనపర్తి



ఇంటింటి సర్వేలో భాగంగా బుధవారం మర్రి కుంటలోని కలెక్టర్ బంగ్లాకు సర్వేకు వచ్చిన ఎన్యుమరేటర్‌కు కలెక్టర్ ఆదర్శ్ సురభి కుటుంబ వివరాలు తెలిపారు. వనపర్తి మున్సిపాలిటీ వార్డు నెంబర్ 10 లోని ఎన్యూమారెటర్ బ్లాక్ 40/Bలోని కలెక్టర్ బంగ్లాలో నివాసం ఉంటున్న కలెక్టర్ ఎన్యుమరెటర్ గోవింద్ అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానం ఇచ్చి ఫారం పూర్తి చేయించారు. ఎన్యూమరేటర్ వెంట సూపర్వైజర్ సరస్వతి ఉన్నారు.

బస్సుల సంఖ్య పెంచాలి

- ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శి సాయిలీల, లక్ష్మి



సమావేశంలో మాట్లాడుతున్న ఐద్వా నాయకురాలు

నవతెలంగాణ-వనపర్తి

ప్రయాణికులకు అనుగుణంగా బస్సుల సంఖ్య పెంచాలని ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సాయిలీల,లక్ష్మి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని భగత్‌సింగ్‌నగర్ మహిళా సంఘం కార్యాలయంలో బుధవారం ఐద్వా ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వారు బస్సుల కొరత వల్ల మహిళలు పడుతున్న ఇబ్బందులపై చర్చించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ.లక్ష్మీ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్న సరిపడ బస్సులు లేక పోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వనపర్తి జిల్లా పరిధిలోని ప్రతి గ్రామానికి బస్సు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. స్వాతంత్రం వచ్చి ఇన్ని సంవత్సరాలు గడుస్తున్నా బస్సులు వెళ్ళని గ్రామాలు కూడా ఇంకా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైవర్లు, కండక్టర్లు మహిళలకు ఫ్రీగా పెట్టడం ద్వారానే బస్సులో ఇలా ప్రయాణిస్తున్నారని కించపరిచినటు, దుర్భాషలాడటం వంటి ఘటనలు చూస్తున్నామన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత మహిళలు, విద్యార్థులు, రైతులు ఈ సమస్యను ఎదుర్కొంటున్నారని . ఆర్టీసీ అధికారులు బస్సుల సంఖ్య పెంచి ప్రజలకు ప్రయాణ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. మహిళలపై దుర్భాషలాడుతున్న ఆర్టీసీ కండక్టర్లు, డ్రైవర్లను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, వారికి తగిన విధంగా ట్రైనింగ్ ఇవ్వాలని కోరారు. ఇలాంటి సమస్యల గురించి చర్చించి స్థానిక ప్రజల గొంతును ప్రభుత్వానికి చేరవేసేందుకు ఐద్వా ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో ఐద్వా జిల్లా నాయకులు ఉమ, శాంతమ్మ మంజుల రాణి, పావని, అనిత తదితరులు పాల్గొన్నారు.

తేమ శాతం నిర్దేశించాకే తూకం వేయాలి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి
- ఉమ్మడి పెబ్బేరు మండలంలోని కొనుగోలు కేంద్రాల పరిశీలన

నవతెలంగాణ-పెబ్బేరు

కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తేమశాతం నిర్దేశించిన స్థాయిలో వచ్చిన వెంటనే తూకం వేసి లోడ్ చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం ఆయన శ్రీరంగాపురం మండల కేంద్రంతో పాటు, నాగరాల, పెబ్బేరు మండలంలోని చెలిమిళ్లలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు కలగకుండా టెంట్ వేసి, ఫ్లెక్సీ కట్టడంతో పాటు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలన్నారు. ధాన్యం క్లీనింగ్ విషయంలో రైతులకు అవగాహన కల్పించాలని ఇన్‌చార్జిలకు, వ్యవసాయ అధికారులకు సూచించారు. ఒక కేంద్రంలో ఒకే రకమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, దొడ్డు, సన్నాలు ఒకే దగ్గర కొనుగోలు చేయడానికి అనుమతించేది లేదన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో ధాన్యంలో తాలు లేకుండా చేసేందుకు ఫ్యాన్లు, సరిపడ గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు కచ్చితంగా ఉండాలని, లేని పక్షంలో మార్కెటింగ్ అధికారిని సంప్రదించాలని సూచించారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత వారికి వేగంగా నగదు



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ సురభి

చెల్లింపులు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు చేసేటప్పుడు తేమ శాతాన్ని చెక్ చేయడంతో పాటు, తాలు లేకుండా చూసుకోవాలని సూచించారు. ఎఫ్ఏక్యూ నిబంధనల ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సూచించారు. ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే లోడింగ్ జరిగి అన్లోడ్ చేసుకుంటేనే రైతులకు నగదు పడుతుందని, కావున డేటా నమోదు వేగంగా చేయాలన్నారు. పీపీసీ ఇన్‌చార్జిలు సన్నరకం ధాన్యం గుర్తించడంలో అవగాహన కలిగి ఉండాలన్నారు.

రైస్ మిల్లుల తనిఖీ

శ్రీరంగాపూర్ మండలంలోని అల్‌హాజీ ఆగ్రో ఇండస్ట్రీస్, పెబ్బేరు మండలంలోని శ్రీసప్తగిరి ఇండస్ట్రీస్ రైస్ మిల్లులను కలెక్టర్ తనిఖీ చేశారు. పీపీసీల నుంచి వచ్చే ధాన్యం దింపుకోవడంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అనే విషయంపై ఆరా తీశారు. పీపీసీల నుంచి వచ్చే ధాన్యం తేమ శాతం సరిగ్గా ఉంటుందా లేదా అని చెక్ చేశారు. మిల్లర్లు ధాన్యం దింపుకున్న తర్వాత తప్పకుండా ట్రక్ షీట్ పత్రాన్ని ఫోటో తీసి పీపీసీకి పంపాలని సూచించారు. ఫోటో పంపితేనే రైతులకి సకాలంలో నగదు అందుతుందని, లేదంటే అలస్యమవుతుందని చెప్పారు. రైతులకు ఇబ్బంది కలగకుండా మిల్లర్లు ధాన్యం అన్లోడ్ చేసుకోవాలన్నారు. ఎఫ్‌సీఐకి ఇవ్వాల్సిన పెండింగ్ సీఎంఆర్ త్వరగా అప్పగించాలని మిల్లర్లను ఆదేశించారు.

కలె క్టర్ వెంట సివిల్‌సప్లై అధికారి కాశీవిశ్వనాథ్, శ్రీరంగా పూ ర్, పెబ్బేరు తాసిల్దార్లు మురళి, లక్ష్మి, ఆయా మండలాల వ్యవసాయ అధికారులు తదితరులు ఉన్నారు.

శ్రీరంగనాథ స్వామి ఆలయాభివృద్ధికి కృషి



పెబ్బేరు: శ్రీరంగాపురం రంగనాథ స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. బుధవారం కలెక్టర్ సతీ సమేతంగా శ్రీరంగాపురంలోని శ్రీదేవి భూదేవి సహిత శ్రీరంగనాథ స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కలెక్టర్ ఆలయ పరిసరాలను పరిశీలించి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన సహకారం ఉంటుందని తెలిపారు. ఆలయం నేలమాలిగలో ఉన్న మ్యూజియంను సందర్శించి స్వర్ణ పెయింటింగ్స్‌ను తిలకించారు. అనంతరం ఆలయ సమీపంలో ఉన్న సర్వవర్గ సామూహిక భవనం, టూరిజం గెస్ట్ హౌస్‌ను కలెక్టర్ పరిశీలించారు. అతిథి గృహంను బాగు చేసి వెంటనే వాడుకలోకి తీసుకురావాలని సంబం ధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా సామూ హిక భవనానికి వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేసి వాడుకలోకి తీసుకురావాలన్నారు. కలెక్టర్ వెంట తాసీల్దార్ మురళి, ఆలయ సిబ్బంది, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

కేజీబీవీ విద్యార్థులకు క్రీడా సామాగ్రి అందజేత



విద్యార్థినులకు క్రీడా పరికరాలు అందజేస్తున్న వారియర్స్ టీం

నవతెలంగాణ-వీపనగండ్ల

వీపనగండ్ల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యార్థులకు బుధవారం వీపీఎల్ విజేత వారియర్స్ టీం క్రీడా సామాగ్రి, డ్రమ్స్ అందజేశారు. ఈ సందర్భంగా టీం స్పాన్సర్ మదుగని బాలపీరు, టీం కెప్టెన్ మధుగని నరేష్ యాదవ్ మాట్లాడుతూ దీపావళి గంగమ్మ జాతర సందర్భంగా గత నాలుగు సంవత్సరాలుగా వీపీఎల్ క్రీడలు నిర్వహిస్తున్నారని ఆపోటీల్లో ఈ ఏడాది తమ టీంకు ద్వితీయ బహుమతి సాధించామన్నారు. మాకు వచ్చిన ప్రైజ్ మనీతో కస్తూర్బా విద్యార్థినులకు క్రీడా సామాగ్రితో పాటు పాఠశాలకు డ్రమ్స్ అందజేశామన్నారు. క్రీడలో విజయం సాధించిన దానికంటే ఈ కార్యక్రమం నిర్వహించడం మాకు ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఎస్‌వో, సిబ్బంది వారిని అభినందించారు. కార్యక్రమంలో టీం సభ్యులు అదేవిధంగా ఎస్‌వో అరుణ, సిబ్బంది పాల్గొన్నారు.

శుభకార్యాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మేఘారెడ్డి



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

నవతెలంగాణ-పెబ్బేరు

పెబ్బేరు, శ్రీరంగాపూర్ మండలాల్లో బుధవారం జరిగిన పలు శుభకార్యాల్లో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పాల్గొన్నారు. శ్రీరంగాపురం మండలం షేర్‌పల్లి గ్రామంలో పార్టీ నాయకుడి గృహప్రవేశ వేడుకల్లో పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. పెబ్బేరు పట్టణంలో మాజీ ఎంపీపీ పద్మావతి వెంకటరమణ కుమారుడి వివాహం, అలాగే అంబేద్కర్ కాలనీలోని కాంగ్రెస్ నాయకుడు వినయ్ వివాహం ఇటీవల జరగడంతో వారి ఇంటి వద్దకు ఎమ్మెల్యే వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంట జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, నాయకులు సురేందర్ గౌడ్, రంజిత్ కుమార్, బీరం రాజశేఖర్ రెడ్డి, దయాకర్‌రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, వెంకటయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి శ్రీనివాస్



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ శ్రీనివాస్

నవతెలంగాణ-వనపర్తి

రోగులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి డాక్టర్ అల్లే శ్రీనివాస్ వైద్యులను ఆదేశించారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ వైద్యాధికారులకు బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ వైద్యులు, 12 ప్యాకేజెస్ సర్వీస్‌ను పూర్తి స్థాయిలో అమలు చేసి పురోగతి సాధించాలని సూచించారు. ప్రతి గర్భిణీ వివరాల నమోదు నుంచి డెలివరీ అయ్యేంతవరకు విధిగా వారికి అందిం చాల్సిన వైద్య సేవలను తూచా తప్పకుండా పాటించాలన్నారు. ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. మిషన్ మధుమేహ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి వారికి డయాబెటిస్ పరీక్షలు నిర్వహించాలన్నారు. దానితోపాటుగా వారికి మందులను అందించాలని సూచించారు. ఎన్సీడీ కార్యక్రమంలో హైపర్ టెన్షన్ బీపీ పేషెంట్లను విధిగా పరీక్షించి వారికి అవసరమైన మందులను ఎప్పటికప్పుడు అందజేయాలన్నారు. టీబీ పేషెంట్లను, అనుమానిత కేసులను వెంటనే గుర్తించి వారికి సరైన వైద్యం అందేలా చొరవ తీసుకోవాలన్నారు. ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ పరిధిలో వైద్య సేవలను పకడ్బందీగా నిర్వహించి పురోగతిని సాధించాలని సూచించారు.జిల్లా ఎన్సీడీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ రామచంద్రరావు మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం ఐదు పీహెచ్చ పరిధిలో జరుగుతున్న మిషన్ మధుమేహ పరీక్షలో భాగంగా ఎన్నింటికి డయాబెటిస్ పరీక్షలు నిర్వహించాలన్నారు. అవసరమైన వారికి కన్ఫర్మేషన్ టెస్టు నిర్వహించి వారిని డయాబెటిక్ రోగులుగా గుర్తించి వారికి సరైన మందులు అందించా లన్నారు. విధిగా ఆన్లైన్లో వీరి వివరాలను తప్పకుండా నమోదు చేయాలని వారికి ఆయుష్మాన్ భారత్ డిజిటల్ హెల్త్ కార్డులని జారీ చేయాలని తెలిపారు. ప్రోగ్రాం అధికారి డాక్టర్ మంజుల మాట్లాడుతూ గర్భిణుల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేస్తూ వారి చెకప్ తప్పకుండా మాసానుసారంగా జరిగేటట్లు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ వైద్యాధికారులు, ఏఎన్ఎంలు ఆశాలు చూసుకోవాలన్నారు. వారి వివరాలను ఆన్లైన్లో నమోదు చేసి రిస్క్ కేసులు ఏమైనా ఉంటే, వారికి సరైన జాగ్రత్తలు తీసుకొని ప్రసవాలు జరిగేటట్లు చొరవ తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రామచంద్రారావు, డాక్టర్ మంజుల, స్టాటిస్టికల్ ఆఫీసర్ నార్యా నాయక్, జిల్లాలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ వైద్యులు, ఎన్సీడీ జిల్లా కోఆర్డినేటర్ మహేశ్వరచారి, డీడీఎం గిరిజ, పరశురాములు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి హరీష్‌రావుకు ఘనస్వాగతం



హరీష్‌రావుకు స్వాగతం పలుకుతున్న బీఆర్ఎస్ శ్రేణులు

నవతెలంగాణ-మదనాపురం

మదనాపురం మండల కేంద్రంలో మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావుకు మండల బీఆర్ఎస్ నాయకులు బుధవారం ఘనంగా స్వాగతం పలికారు. మదనాపురం మీదుగా కురుమూర్తి ఆలయానికి వెళ్తున్న హరీష్‌రావుకు దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా యాదవులు హరీష్ రావుకు గొంగడితో సత్కరించి గొర్రెపిల్లను బహూకరించారు. అదేవిధంగా ముదిరాజ్ సంఘం, మైనారిటీ నాయకులు శాలువాలు కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రావణ్‌కుమార్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బిట్లి యాదగిరి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు జయంతమ్మ, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద దోషులను పట్టుకోలేరా..?

- బీసీ పొలిటికల్ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగేందర్ గౌడ్

నవతెలంగాణ-పెబ్బేరు



అగ్ని ప్రమాద ప్రాంతాన్ని పరిశీలిస్తున్న రాచాల యుగేందర్ గౌడ్

పెబ్బేరు మార్కెట్ యార్డు గోదాం అగ్ని ప్రమాద దోషులను పట్టుకోలేరా అని బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు రాచాల యుగంధర్ గౌడ్ అధికారులు, పోలీసులను ప్రశ్నించారు. బుధవారం ఆయన అగ్ని ప్రమాదానికి గురైన పెబ్బేరు మార్కెట్ యార్డు గోదాంను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అగ్ని ప్రమాదం జరిగి 7 నెలలు గడిచినా నేటికీ నేరస్థులను ఇంకా పట్టుకోలేదన్నారు. అధికారిక లెక్కల ప్రకారం గోదాంలో 12.94 లక్షల గన్నీ బ్యాగులు నిల్వ చేయగా అగ్ని ప్రమాదంలో అవి కాలి పోయాయని, వాటి విలువ దాదాపు రూ.10 కోట్లకు పైగానే ఉంటుందన్నారు. మూడు గోదాములు సైతం ఎందుకూ పనికి రాకుండా పోయాయని వాటి నిర్మాణానికి సైతం రూ.10 కోట్లు ఖర్చవు తుందన్నారు. వీటన్నింటికీ బాధ్యులెవరని ప్రశ్నించారు. అధికారులను ప్రమాద వివరాలు అడిగితే షాట్ సర్క్యూట్ వల్ల కాలిందని బుకాయిస్తున్నారని, గోదాంకు కరెంట్ కనెక్షనే లేకుంటే షాట్ సర్క్యూట్ అయిందని ఎలా చెబుతారని ప్రశ్నించారు. గోదాంలోని 7 లక్షల మేర గన్నీ బ్యాగులు మాయం చేసేందుకే అగ్ని ప్రమాదమన్నారు. ఘటనకు మూడు రోజుల మందే డీఎస్‌వో సెలవులపై ఎందుకెళ్లారన్నారు. ఈ కేసు పోలీసులకు అప్పగించినా ఎందుకు ఇంత కాలం కాలయాపన చేస్తున్నారన్నారు. ప్రెస్‌మీట్ పెడితేనే అరెస్టులు చేసే పోలీసులు ఏడు నెలలైనా దోషులెవరో ఎందుకు గుర్తించలేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఈ ఘటనకు కారుకులెవరో తేల్చకపోతే సీఎం రేవంత్ రెడ్డి, సంబంధిత మంత్రి, రాష్ట్ర డీజీపీకి సమస్యను విన్నవిస్తానన్నారు. కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటన్న గౌడ్, నాయకులు యాదగిరి, రమేష్, సితార వెంక టేశ్వర్లు, రాఘవేందర్, రాజు, నాగరాజు, పరుషరాముడు పాల్గొన్నారు.

ఇంటింటి సమగ్ర సర్వే 92 శాతం పూర్తి

నవతెలంగాణ -నవాబ్ పేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక కుటుంబ సర్వే 92 శాతం పూర్తి అయ్యిందని ఎంపీడీవో జయరాంనాయక్ తెలిపారు. నవాబ్ పేట మండల పరిధిలోని వివిధ గ్రామాలలో కొనసాగుతున్న ఇంటింటి సమగ్ర సర్వేను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో సరవ్వే దాదాపు చివరి దశకు చేరుకుందన్నారు. మండలంలోని 42 గ్రామాల్లో 13,815కుటుంబాలకు గాను 12,559 కుటుంబాల సర్వే పూర్తి చేసినట్లు తెలిపారు. సర్వే వివరాలను ఆన్లైన్లో నమోదు చేస్తామని తెలిపారు. తీగల పల్లి గ్రామంలో నిర్వహించిన సర్వేలో ఎస్సై విక్రమ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి నరేందర్ గ్రామ యువకుడు ఆశన్న తదితరులు పాల్గొన్నారు.

నేడు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో సదర్

- హాజరుకానున్న రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్, జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీ
- సదర్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు శాంతన్న యాదవ్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్



సమావేశంలో మాట్లాడుతున్న శాంతన్న యాదవ్, లక్ష్మణ్‌యాదవ్

నవతెలంగాణ-మహబూబ్ నగర్

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో గురువారం అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో సదర్ వేడుకలు నిర్వహించనున్నట్లు జిల్లా గొర్రెల పెంపకం దారుల సంఘం చైర్మన్, సదర్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు శాంతన్న యాదవ్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బి అతిథి గృహంలో బుధవారం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని క్లాక్‌టవర్ వద్ద గురువారం రాత్రి ఘనంగా నిర్వహించనున్న సదర్ వేడుకలకు ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్, పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ, స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, హాజరవుతారన్నారు. గత ప్రభుత్వం కురుమ యాదవులను చిన్నచూపు చూస్తూ సదర్ వేడుకలను విస్మరించిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సదర్ వేడుకలను అధికారికంగా నిర్వహించడం అభి నందనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించడం కురుమ యాదవులకు ఎంతో గౌరవప్రదమన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డికి కృతజ్ఞ తలు తెలుపుతున్నామన్నారు. జిల్లా కేంద్రంలోని ఎల్ల మ్మ గుడి నుండి దున్నపోతులతో ర్యాలీ నిర్వహిస్తూ 7 గంటలకు క్లాక్ టవర్ చౌరస్తాకు చేరుకుం టుందన్నారు. అక్కడ జిల్లా కేంద్రంలోని వివిధ వార్డులతో పాటు సమీప గ్రామాల నుంచి వచ్చే దున్నపోతులతో విన్యాసాలు ఉంటాయని తెలిపారు. ఈ వేడుకలకు జిల్లాలోని కురుమ యాదవులు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో యాదవ సంఘం, సదర్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఇంటింటి కుటుంబ సర్వేను వందశాతం పూర్తి చేయాలి : డీఈఓ



నవతెలంగాణ-తిమ్మాజిపేట

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఎలాంటి అలసత్వం లేకుండా 100 శాతం పకడ్బందీగా చేపట్టాలని తిమ్మాజీపేట మండలం ప్రత్యేక అధికారి, డీఈఓ గోవిందరాజులు పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. బుధవారం మండల పరిధిలోని గుమ్మకొండ గ్రామంలో కుటుంబ యజమాని కుమ్మరి కృష్ణయ్య ఇంటిని సందర్శించి కుటుంబ సర్వే వివరాలను అడిగి తెలుసుకున్నారు. గుమ్మకొండ గ్రామంలో 480 కుటుంబాలు ఉన్నాయని, ఇప్పటి వరకు 330 కుటుంబాల సమగ్ర సర్వే నిర్వహించామని పంచాయతీ కార్యదర్శి తెలుపగా, మిగిలిన 115 ఇండ్లను సర్వే చేసి ఆన్‌లైన్‌లో నమోదు ప్రక్రియను సజావుగా పూర్తి చేయించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ నిర్ధారణ వివరాలు తప్పుగా లేకుండా నమోదు చేయాలని సూచించారు. అనంతరం గుమ్మకొండ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని ఆదేశించారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని సూచించారు.

కార్పొరేట్ శక్తులకు అనుకూలతతో దేశ ప్రజలకు నష్టాలు : సీఐటీయూ



నవతెలంగాణ-తెలకపల్లి

కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మారడంతో దేశ ప్రజలకు రైతులకు కార్మికులకు నష్టం ఏర్పడుతుందని జిల్లా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు అన్నారు. బుధవారం మండల కేంద్రానికి చేరుకున్న వారు కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈనెల 26న నిరసన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. అందుకు సంబంధించిన కరపత్రాలను వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర పాలకులు కార్పొరేట్ అనుకూల ఆర్థిక విధానాల వల్ల దేశ ప్రజలు రైతులు కార్మికులు అనేక కష్టాలను ఎదుర్కొంటున్నారని బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 26న జరిగే కార్యక్రమాల్లో కార్మికులు, రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. దేశవ్యాప్తంగా రైతు సంఘాలు, కార్మిక సంఘాలు, జయింట్ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 15 నుంచి 25 వరకు విస్తృతంగా ప్రచారాలు నిర్వహించి 26న జిల్లా కేంద్రాల్లో, మండల కేంద్రాల్లో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గోపాసు లక్ష్మణ్, సీఐటీయూ నాయకులు విజయ్ గౌడు, మహేష్, హుస్సేన్, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు కొంగరి కాశన్న తదితరులు పాల్గొన్నారు.

లగచర్ల ప్రాంతానికి వెళ్తున్న వారి అరెస్ట్



నవతెలంగాణ-కొల్లాపూర్

లగచర్ల ప్రాంత గిరిజన, పేద రైతుల కుటుంబాలను సందర్శించడం నేరమా అని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.అశోక్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.తార సింగ్ అన్నారు. బుధవారం లగచర్ల రైతుల కుటుంబాలను సందర్శించడానికి వెళ్తున్న గిరిజన, ఎస్ఎఫ్ఐ సంఘాల నాయకులను కొల్లాపూర్ పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌లో ఉంచారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నియంతృత్వ ధోరణి విడనాడాలని, రాష్ట్రవ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్బంధించిన గిరిజన నాయకులను వెంటనే విడుదల చేయాలన్నారు.

మినుము పంటల పరిశీలన



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మండలం ఎల్లూరు గ్రామంలో కొల్లాపూర్ వ్యవసాయ సహాయ సంచాలకులు బి.జగ్గు నాయక్ మినుము పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి రైతులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ మినుము పంట ప్రస్తుతం 40-60 రోజుల దశలో పూత, కాయ దశలో ఉందన్నారు. ప్రస్తుతం తెల్ల దోమ (పల్లాకు వైరస్ తెగులు) గమనించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సి.చిన్న హుస్సేన్ యాదవ్, ఏఈఓ జి.మౌనిక, రైతులు నక్క బొజ్జన్న, ఎండి.షకీల్ పాల్గొన్నారు.

నేడు మండలస్థాయి చెకుముకి సైన్స్ సంబురాలు

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

జన విజ్ఞాన వేదిక తెలంగాణ సమగ్ర శిక్ష అభియాన్ వారి సహకారంతో శాస్త్రీయతే పరమావధిగా కొల్లాపూర్ మండల కేంద్రంలో గురువారం నిర్వహించనున్నట్లు జన విజ్ఞాన వేదిక కొల్లాపూర్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు మహమూద్, రమణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలస్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌కి 'పాఠశాల స్థాయిలో 8, 9, 10వ తరగతుల విద్యార్థులను తెలుగు మీడియం నుంచి (3), ఇంగ్లీష్ నుంచి (3) స్కూల్ టాపర్స్ టీమ్‌ని ఉదయం 10గంటలకి కొల్లాపూర్ మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలకి గైడ్ టీచర్‌తో పంపించాలని కోరారు. అదేవిధంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులని జిల్లాస్థాయికి ఎంపిక చేస్తామని తెలిపారు. వక్తల వైజ్ఞానిక సందేశాలు, హాజరైన విద్యార్థులకు బహుమతుల ప్రధానం ఉంటుందని, అన్ని రకాల యాజమాన్య పాఠశాలలు సహకరిస్తూ జయప్రదం చేయాలన్నారు.

మద్దిమడుగు దేవస్థానం అభివృద్ధికి కృషి చేస్తా

- **ఆలయ కమిటీ చైర్మన్ రాములు నాయక్**



నవతెలంగాణ-అచ్చంపేట

పదరా మండలంలోని మద్దిమడుగు అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తాన ని, మద్దిమడుగు ఆలయానికి దేశవ్యాప్తంగా గుర్తించి తెచ్చే విధంగా ప్రణాళికలు రూపొందిస్తామని ఆలయ కమిటీ చైర్మన్ రాములు నాయక్ తెలిపారు. బుధవారం ఆయన నవ తెలంగాణతో మాట్లాడారు. తనపై నమ్మకంతో ఆలయ కమిటీ చైర్మన్‌గా అవకాశం కల్పించినందుకు ఎమ్మెల్యే వంశీకృష్ణకి కృతజ్ఞతలు తెలిపారు. బ్రహ్మోత్సవాలు డిసెంబర్ మొదటి వారంలో జరగనున్నాయి. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు పైన గురువారం అన్ని శాఖల అధికారులతో ఆలయ ప్రాంగణంలో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు చైర్మన్ తెలిపారు. ముఖ్య అతిథులుగా నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు.

ఘనంగా పారిశుధ్య కార్మికులకు సన్మానం



నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని మంగనూర్ గ్రామంలో బుధవారం ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం పురస్కరించుకొని పంచాయతీ పారిశుధ్య కార్మికులను శాలువాలతో ఎంపీడీఓ కతలప్ప ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పరిసరాల పరిశుభ్రతలో పంచాయతీ కార్మికుల పాత్ర వెలకట్టలేనిదని కొనియాడారు. ఆయన వెంట గిర్దావర్ బాల్‌రాజు, పంచాయతీ కార్యదర్శి జిల్లెల పర్వతాలు, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు ఉన్నారు.

పదోవ జోనల్ స్థాయి క్రీడలలో.. గురుకుల విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-అచ్చంపేట

గత వారం రోజులుగా లింగాల సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో పదవ జోనల్ స్థాయి క్రీడలు నిర్వహించారు. అచ్చంపేట సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థులు ప్రతిభ కనబరిచి ఓవరల్ ఛాంపియన్‌గా ఎంపికయ్యారు. లాంగ్ జంప్, హై జంప్‌లలో విజేతగా ప్రవీణ్, హైజంప్‌లో వినయ్, షాట్‌పుట్ విజేత ప్రవీణ్ పదిమంది విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ తీగల అంజయ్య, వైస్ ప్రిన్సిపాల్ రామకృష్ణ, మహేశ్, పీఈటీ జ్యోతి విద్యార్థులను అభినందించారు.

చిన్నారికి దూ రెడ్డి సురేందర్ రెడ్డిని దీవెనలు



నవతెలంగాణ-కోడేరు

మండల కేంద్రంలోని కాంగ్రెస్ యువ నాయకుడు పుట్ట రాము కూతురు పుష్పాలంకరణ కార్యక్రమంలో వారి ఆహ్వానం మేరకు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దూ రెడ్డి సురేందర్ రెడ్డి హాజరై చిన్నారిని దీవించారు. కార్యక్రమంలో రామ్ లక్ష్మణ్, మేడిమాకుల శేఖర్, నిరంజన్, అశోక్ పాల్గొన్నారు.

మట్టి నమూనా పరీక్షలపై విద్యార్థులకు అవగాహన

వెల్దండ : మండల పరిధిలోని గుండాల సమీపంలోని ఏకలవ్య మోడల్ పాఠశాలలో బుధవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు మట్టి నమూనాల సేక రించడం, మట్టి నమూనాల పరీక్షలు ఎలా చేయాల నే, మట్టి నమూనాలను బట్టి ఏ రకమైన పంటలు వేయాలనే అంశంపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. మట్టి నమూనాలు తీసే పద్ధతి, పరీక్షించే పద్ధతిని చూపించడం చూపించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రదీప్, మండల వ్యవసాయ అధికారి శోభారాణి, వ్యవసాయ విస్తరణ అధికారి సురేష్ గౌడ్ పాల్గొన్నారు.

పాఠశాలల తనిఖీ



వెల్దండ : మండల పరిధిలోని తిమ్మినోనిపల్లి, రాచూర్ ప్రాథమిక పాఠశాల, జిల్లా ఉన్నత పాఠశాల, రాచూర్ తండా పాఠశాలలను మండల విద్యాధికారి చంద్రుడు బుధవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థుల వ్యక్తిగత సామర్థ్యాలను విద్యార్థులను అడిగి, తరగతి గదిలో ఉపాధ్యాయులు చెప్పిన చదువులను పరిశీలించి తెలుసుకున్నారు. ఎంఏఎస్ ఎగ్జామ్స్, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి నాణ్యమైన భోజనం అందించేలా వంట ఏజెన్సీ నిర్వాహ కులు కృషి చేయాలని సూచించారు. అలాగే 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలు కావలసిన ముఖ్యమైన సూచనలు అందించారు.

కల్వకుర్తి నియోజకవర్గంలో..

ఫోన్ ట్యాపింగ్ ప్రకంపనలు..!

- **మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌కు బిగుస్తున్న ఉచ్చు**
- **ఎమ్మెల్యే కసిరెడ్డికి సంబంధించిన రెండు నెంబర్లు ఇచ్చినట్లు ఒప్పుకున్న మాజీ ఎమ్మెల్యే**



నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

తెలంగాణ రాష్ట్రంలో హాట్ టాపిక్‌గా మారిన ఫోన్ టాపింగ్ వ్యవహారం కల్వకుర్తి నియోజకవర్గంలో ప్రకంపనలు సృష్టించింది. మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌ను ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో అధికారులు ఆయన నోటీసులు ఇచ్చి ప్రశ్నించారు. ఇంటలిజెన్స్ అధికారి తిరుపతన్నకు ప్రస్తుత ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి సంబంధించిన రెండు ఫోన్ నెంబర్ ఇచ్చి ట్యాపింగ్ చేయించినట్లు మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఒప్పుకున్నారు. దీంతో ఈ కేసు ఆయన మెడకు చుట్టుకుంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతుంది. 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు జైపాల్ యాదవ్ ఎమ్మెల్యేగా, కసిరెడ్డి నారాయణరెడ్డి ఎమ్మెల్సీగా కొనసాగారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్ టికెట్ కోసం కసిరెడ్డి నారాయణరెడ్డి తీవ్రంగా ప్రయాణించారు. ఈ నేపథ్యంలోనే తన సామాజిక వర్గానికి చెందిన తిరుపతన్నకు టచ్‌లోకి వెళ్లిన జైపాల్ యాదవ్ కసిరెడ్డి నారాయణరెడ్డికి సంబంధించిన రెండు ఫోన్ నెంబర్లను తిరుపతన్నకు పంపించి వారు ఎవరెవరితో మాట్లాడుతున్నారు. తదితర సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకున్నట్లు విచారణ అధికారులు గుర్తించినట్లు సమాచారం. తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో సైతం కసిరెడ్డి నారాయణ రెడ్డికి సంబంధించిన ఫోన్ నెంబర్లు ట్యాప్ చేసి వివరాలు సేకరించినట్లు తెలుస్తుంది. ఈ విషయంపై ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఫోన్ నెంబర్లు ట్యాపింగ్ చేయించిన వ్యక్తులను వదిలిపెట్టే ప్రసక్తే లేదని సన్నిహితుల వద్ద ప్రస్తావించినట్లు సమాచారం. ఇప్పటికే జైపాల్ యాదవ్‌ను ప్రశ్నించిన అధికారులు నెక్స్ ఎలాంటి స్టెప్ వేస్తారో వేచి చూడాలి. ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకున్నందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. ఈ కేసులో తిరిగిన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌పై చర్యలు తప్పవనే అభిప్రాయం వ్యక్తమవుతుంది.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి : కలెక్టర్



నవతెలంగాణ-తెలకపల్లి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల అభివృద్ధి కోసం మహిళా సమైక్య, శ్రీనిధి ద్వారా అందిస్తున్న పథకాలను, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలు, కుటుంబాలు ఆర్థికంగా ఎదగాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు.బుధవారం మండల పరిధిలోని వట్టిపెల్లి గ్రామానికి చేరుకున్న వారు శ్రీనిధి ద్వారా ఏర్పాటు చేసుకున్న మదర్ యూనిట్ కోడి పిల్లల పెంపకాన్ని పరిశీలించారు. జ్యోతి మహిళా సంఘం సభ్యురాలు నీలం లలిత వెంకటేష్ ద్వారా రాజశ్రీ కోడి పిల్లల యొక్క ఎదుగుదల, దాన గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు వెనకబడిన గ్రామీణ కుటుంబాల అభివృద్ధి కోసం ఎన్నో రకాల పథకాలను ప్రవేశపెట్టారని, వాటిని ఉపయోగించుకుని ఎదగాలని సూచించారు. ఇంకుబేటర్ సహాయంతో గుడ్లను పెట్టి కోడి పిల్లలని ఇరవై ఒక్క రోజుకు ఉత్పత్తి అయ్యే మిషన్ పరిశీలించారు. తెలకపల్లిలో పాల ఉత్పత్తి కేంద్రం, పిండిగిర్నీ, బట్టల వ్యాపారం, కుట్టు మిషను, టెంట్ హౌస్, అయ్యప్ప సంఘంలోని సభ్యురాలు వరలక్ష్మి, హనుమాన్, హోం నీడ్స్, ప్రింటింగ్ ప్రెస్ పరిశీలించారు. తర్వాత మాసూమ్ బాబాలోని సభ్యురాలు ధరణి మానస కమ్యూనికేషన్, సౌజన్య మహిళా సంఘం అంజనమ్మ, సభ్యురాలు వెంకటేశ్వర ధరణి దుర్గాబాయి మహిళా సంఘంలోని సభ్యురాలు విజయ, రోలింగ్ మిషన్ చీరలు మంచిగా చేయడం వంటివి స్వయం సహాయక సంఘంలోని సభ్యురాళ్లకు మండల మహిళా సమాఖ్య నుంచి సీఐఎఫ్ కమ్యూనిటీ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్, స్త్రీ నిధి రుణాలచేత వివిధ కుటుంబాలు అభివృద్ధి మార్గంలో జీవనోపాదులను పూర్తిస్థాయిలో అభివృద్ధి మార్గంలో చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా అడిషనల్ డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, డీపీఎంలు వెంకటేష్, సుధాకర్, నరసింహులు, అరుణాదేవి, ఏపీఎంలు బి.నిరంజన్, సంతోష్, సీసీలు నరసింహ, నిరంజన్, సుగుణయ్య, సుజాత, మహిళా సంఘం సభ్యురాలు పాల్గొన్నారు.



పెద్దకొత్తపల్లి : ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేయాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. మండల పరిధిలోని సాతాపూర్ గ్రామంలో లక్ష్మి అనే మహిళ రూ.2లక్షల 91వేలతో ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా ఏర్పాటు చేసిన సాయిశ్రీ కోడిపిల్లల పెంపకం కేంద్రాన్ని బుధవారం కలెక్టర్ సందర్శించారు.ఆయన వెంట శ్రీనిధి అదనపు పీడీ లక్ష్మీనారాయణ, డీపీఎం అరుణాదేవి, డీఆర్డీఏ, శ్రీనిధి అధికారులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం

- **సంయుక్త కిసాన్ మోర్చా కార్మిక సంఘాల పిలుపు**



నవతెలంగాణ-కందనూలు

కేంద్ర ప్రభుత్వ రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దామని సంయుక్త కిసాన్ మోర్చా కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. బుధవారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో రైతు కార్మిక వ్యవసాయ కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిలుక బాల్ రెడ్డి మాట్లాడుతూ సంయుక్త కిసాన్ మోర్చా ట్రేడ్ యూనియన్ వ్యవసాయ కార్మిక సంఘాలు కేంద్రంలోని బీజేపీ ప్రజా, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దామన్నారు. ఈనెల 25 వరకు జిల్లా వ్యాప్తంగా గ్రామ గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని పిలుపునిచ్చారు. 26వ తేదీన జిల్లా కేంద్రంలో మండల కేంద్రాలలో సభలు సమావేశాలు ర్యాలీలు నిర్వహించాలన్నారు. దేశంలోని రైతులు పండించిన అన్ని రకాల పంటలకు 50శాతం కలిపి మద్దతు ధర ప్రకటించి చట్టబద్ధ కొనుగోలు హామీ ఇవ్వాలన్నారు. దేశవ్యాప్తంగా రైతాంగానికి ఉన్న పంట రుణాలను మాఫీ చేయాలని, భూసేకరణ 2013 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రైతాంగానికి రైతు భరోసా వానాకాలం, యాసంగి పంటలకు వెంటనే ఇవ్వాలని, ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా పంటలకు బోనస్ ఇవ్వాలని కౌలు రైతులను గుర్తించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు వారికి అందే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా అధిక ధరలు తగ్గించాలని ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టం చేయాలని, మతాల మధ్యన విభజన ఆపి రాజ్యాంగంలో పొందుపరచుకున్న లౌకిక సంప్రదాయాలను కాపాడాలని దళితులు, గిరిజనులు, మహిళలు, చిన్నపిల్లలపై, మైనార్టీలపై జరుగుతున్న దాడులను, హత్యలను, అత్యాచారాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసులు, రాష్ట్ర కమిటీ సభ్యులు జి.లక్ష్మణ్, జిల్లా సహాయ కార్యదర్శి నాగరాజు, సీఐటీయూ జిల్లా నాయకులు డి.ఈశ్వర్, జి.అశోక్, దశరథం నాయక్, తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ బస్సు ఢీకొట్టిన ట్రాక్టర్

- **ఇద్దరు చిన్నారులకు గాయాలు**
- **బస్సు బోల్తా, తప్పిన ప్రాణాపాయం**
- **పాఠశాల యాజమాన్యానికి షోకాజ్ నోటీసు ఇచ్చిన డీఈఓ**



నవతెలంగాణ-బిజినేయపల్లి

మండలంలోని వట్టెం గ్రామంలో పాఠశాలకు స్కూలు పిల్లలను తీసుకొని వస్తున్న స్కూల్ బస్సును పొలంలో నుంచి రోడ్డుపైకి ట్రాక్టర్ ఎక్కించే క్రమంలో అటుగా వస్తున్న బస్సు గమనించకుండా ఢీకొట్టడంతో బస్సు రోడ్డుకు అవతల వైపు ఉన్న పొలంలో బోల్తా పడింది. బస్సులో ఉన్న 18 పిల్లల్లో రోహిత్, ప్రియాంక అనే ఇద్దరు గాయపడినట్లు స్థానికులు తెలిపారు. స్థానికులు బుధవారం తెలిపిన వివరాల మేరకు మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ పాఠశాలకు చెందిన బస్సు తిమ్మాజిపేట మండలం కోడుపర్తి గ్రామంలో పిల్లలను ఎక్కించుకొని మరో గ్రామం బాజీపూర్ ఉన్న విద్యార్థులను ఎక్కించుకునేందుకు వెళ్తుండగా రోడ్డుకు ఇరువైపుల పిచ్చిచెట్లు ఏపుగా పెరగడంతో రోడ్డుపై వస్తున్న బస్సును గమనించని ట్రాక్టర్ డ్రైవర్ పొలంలోంచి రోడ్డు ఎక్కించాడు. చివరి క్షణంలో ట్రాక్టర్‌ను గమనించిన బస్సు డ్రైవర్ ట్రాక్టర్‌ను తప్పించేందుకు మరోవైపు రోడ్డు కిందకు బస్సును దించాడు. వేగంగా వచ్చిన ట్రాక్టర్ ఢీకొట్టడంతో బస్సు బోల్తా పడింది. వెంటనే పొలాల్లో ఉన్న రైతులు గమనించి బస్సు అద్దాలు పగలగొట్టి చిన్నారులను బయటకు తీశారు. స్వల్ప గాయాలతో చిన్నారులతో ప్రాణాపాయం బయటపడడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. గాయాలైన చిన్నారులను 108లో జిల్లా ఆస్పత్రికి తరలించారు.

- **పాఠశాల యాజమాన్యానికి షోకాజ్ నోటీసు**

బస్సు ప్రమాదం జరిగి ప్రాణాపాయం జరగకున్నా నిర్లక్ష్యంగా వ్యవహరించిన పాఠశాల యాజమాన్యానికి పాఠశాల గుర్తింపు ఎందుకు రద్దు చేయకూడదో వివరణ ఇవ్వాలని డీఈఓ గోవిందరాజులు షోకాజు నోటీసు ఇచ్చినట్లు తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు పిల్లల భద్రతకు ప్రాముఖ్యత ఇవ్వకపోయినను, బస్సుల ఫిట్‌నెస్, డ్రైవర్ల సామర్థ్యం పరిశీలన ఎప్పటికప్పుడు చేయకపోయిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రమాదం జరిగిన స్థలాన్ని పరిశీలించి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

- **కోనేరు సంస్థ ఏరియా కో-ఆర్డినేటర్ శ్రీనివాస్ యాదవ్**

కోడేరు : బాల్య వివాహాలను నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోనేరు సంస్థ ఏరియా కో-ఆర్డినేటర్ ఎం.శ్రీనివాస్ యాదవ్, కానిస్టేబులు జానకి అన్నారు. బుధవారం కోడేరు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కేజీబీవీ యస్ఓ కవిత, ఫౌండేషన్ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటి మండల కో-ఆర్డినేటర్ చంద్రయ్య, కానిస్టేబులు జానకి, రవీందర్, బయాన్న, అశోక్, తదితరులు పాల్గొన్నారు.



ఓటరు నమోదును సద్వినియోగం అయ్యేలా చూడాలి

- **తహసిల్దార్ రామకృష్ణయ్య**



నవతెలంగాణ-తిమ్మాజిపేట

18ఏళ్లు పైబడిన యువతీ, యువకులు ఓటరుగా నమోదు చేసుకోవడానికి కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం అయ్యేలా చూడాలని తహసీల్దార్ రామకృష్ణయ్య అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం బూత్ స్థాయి అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈనెల 23, 24 తేదీలలో ప్రత్యేక ఓటర్ నమోదు సవరణ కార్యక్రమ నిర్వహణపై బూత్ స్థాయి అధికారులకు తహసీల్దార్ అవగాహన కల్పించారు. జనవరి 2025 ఒకటవ తేదీ నాటికి 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కర్ని ఓటరుగా నమోదయ్యేలా చూడాలన్నారు. గ్రామాలలోని గ్రామ పంచాయతీ కార్యాలయాలలో అందుబాటులో ఉండి అర్హులైన ప్రతి ఒక్కరి నుండి దరఖాస్తు తీసుకోవాలన్నారు. ఆరవ నెంబర్ ఫారంతో పాటుగా ఆధార్ కార్డు చదివిన ధ్రువపత్రపు జిరాక్సులు జత చేసిన దరఖాస్తులను తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ జ్యోతి, సీనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ రవిచందర్, జూనియర్ అసిస్టెంట్ ఉదయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

పాఠశాలను ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-బిజినపల్లి

మండలంలోని మమ్మాయిపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను బుధవారం డీఈఓ గోవిం దరాజులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు రికార్డులను, మధ్యాహ్న భోజనం రికార్డులను పరిశీలించారు. అనంతరం తరగతి గదుల్లోని విద్యార్థుల విద్యా సాధన సామర్థ్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆసక్తి కల్గించే విధంగా విద్యాబోధన, పాఠశాల వాతావరణం ఉండాలని సూచించారు. ఆయన వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వకుల, ఉపాధ్యాయురాలు ప్రియదర్శిని ఉన్నారు.

నేడు దివ్యాంగులకు ఆటల పోటీలు

నవతెలంగాణ-కందనూలు

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్తు బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో దివ్యాంగులకు ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా దివ్యాంగుల విజిలెన్స్ మానిటరింగ్ సభ్యుడు కందనూలు నిరంజన్ బుధవారం ఒక ప్రకటన తెలిపారు. ఉదయం 9గంటలకు కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆటల పోటీలను ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. మహిళలు, పురుషులకు జూనియర్, సీనియర్ విభాగాలలో వీల్ చైర్ రన్నింగ్, పరుగు పందెం, షాట్ పుట్, చదరంగం, క్యారమ్స్, తదితర ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

పంట వ్యర్థాలను కాల్చరాదు

- **మండల వ్యవసాయ అధికారి నాగజ్యోతి**



నవతెలంగాణ-కోడేరు

రైతులు పంటల అనంతరం ఏర్పడిన పంట వ్యర్థాలను కాల్చరాదని మండ ల వ్యవసాయ అధికారిని నాగజ్యోతి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మండల కేంద్రంలోని వ్యవసాయ పంట పొలాలను సందర్శించి రైతులకు పంట వ్యర్థాల ఉపయోగంపై ఆమె రైతులకు అవగాహన కల్పించారు. పంట పొలాల్లోని వరి కొయ్యలను కాల్చడం ద్వారా పంటలోని కర్బనం, పంటల పెరుగుదలకు ఉప యోగపడే సూక్ష్మజీవులు నశించడంతోపాటు పర్యావరణానికి హాని కలుగుతుం దన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి మధుసూదన్ రెడ్డి, రైతులు ఉన్నారు.

ఈ స్థలం ముదిరాజ్ ఉద్యోగులది



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మండల పరిధిలోని డాక్యుమెంటు నెంబరు 1111 ఆఫ్ 199-1 గల 500 చదరపు గజాల స్థలం ముదిరాజులదే అని ముదిరాజుల సంఘం ప్రధాన కార్యదర్శి తూర్పు కుమారస్వామి ముదిరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం కొల్లాపూర్ పట్టణంలో ఆర్ఐడి పాఠశాల పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సాలు ఈనెల 27, 28, 29వ తేదీల్లో జరుగనున్నాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రానుండటంతో ప్రాధాన్యత సంతరించుకుంది. ఇందులో భాగంగా ముదిరాజుల భూమిని వాహనాల పార్కింగ్ కోసం కొల్లాపూర్ మున్సిపల్ 10 వార్డు కౌన్సిలర్ రహీమ్ పాష, నర్సింహరావు చదును చేస్తుండగా ముదిరాజులు ఎందకు చదును చేస్తున్నారని ప్రశ్నించారు. దీంతో వారు స్పందిస్తూ.. సీఎం కార్యక్రమానికి వీలుగా ఈ స్థలం పార్కింగ్‌కు ఉపయోగించుకుంటామని కార్యక్రమం పూర్తి కాగానే మీ స్థలం మీకు ఇస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సహాయ కార్యదర్శి కోట్ల నీరజ, ఉపాధ్యక్షులు లక్ష్మి ఉన్నారు.

'ఎల్లవేళలా అండగా ఉంటాం'



నవతెలంగాణ-పెంట్లవెల్లి

మల్లేశ్వరం గ్రామ వాస్తవ్యులు బంకల శివ అనారోగ్యంతో బాధపడుతూ కొన్ని రోజులుగా తీవ్ర అస్వస్థ తకు గురికావడంతో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో డిష్ రవి చొరువ చూపి వారికి రూ.5వేలు, ఒక రైస్ బ్యాగును అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారి కుటుంబానికి ఎల్లవేళలా సహాయ సహకారాలను అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మధుగం నరసింహ్మా యాదవ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భోగ్యం నరసింహ్మా నాయుడు, సింగిల్ విండో డైరెక్టర్ మధుగం బాలరాజ్ యాదవ్, పార్టీ గ్రామ అధ్యక్షుడు పసుల రాజు యాదవ్, మాజీ ఎంపీటీసీ రాముడు, రాజు, కురుమయ్య, కేషపోగుల శేఖర్, రాముడు, మాల కురుమయ్య, వెంకటయ్య, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

మాక్ పోలింగ్లో 17 ఓట్ల మెజార్టీతో మంజుల ఎన్నిక



నవతెలంగాణ-పెంట్లవెల్లి

మండలంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ పోలింగ్‌లో 8మంది విద్యార్థులు పోటీ చేయగా అంతిమంగా 17 ఓట్ల మెజారిటీతో మంజుల అనే విద్యార్థిని ఎన్నికయ్యారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వాణి, సోషల్ స్టడీస్ ఉపాధ్యాయురాలు సుశీల, పాఠశాల సిబ్బంది జ్యోతి, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

'167కె బైపాస్‌కు దళితుల భూములు ఇవ్వము'

- **సంపన్నుల భూములకు డిమాండ్ పెరుగడం కోసమే సర్వే దారి మాలింపు**



నవతెలంగాణ-తాడూర్

167కె బైపాస్‌కు దళితుల భూములు ఇవ్వమని తాడూరు మండల కేంద్రంలోని రైతులతో సమావేశమై రైతులు చింత సత్తి, వెన్నుపోతుల కాశన్న మాట్లా డుతూ సంపన్నుల భూముల కొరకు సర్వే చేరని ఆవేదన వ్యక్తం చేశారు. దళితుల భూములు ఎకరం, రెండు ఎకరాలు ఉన్న వారి పొలం రోడ్డు పేరుతో లాక్కోవ డం సరైనది కాదన్నారు. అలా జరిగితే వారి కుటుంబాలు రోడ్డున పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. సర్వే ఒకటికి రెండు సార్లు చేసి సంపన్నుల భూముల కుండా సర్వే చేయకుండా బడుగు బలహీన వర్గాల దళితులకు సంబంధించిన భూముల గుండా సర్వే చేయడం దారుణమ న్నారు. కల్వకుర్తి-నంద్యాల జాతీయ రహదారి దళితుల భూముల గుండా రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం తాడూర్ ఎస్సై గురుస్వామికి శాఖ పరంగా రైతుల పక్షాన ఉండాలని వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రైతులు మంచెల మల్లేష్, హనుమంతు, సత్యనారాయణ, శేఖర్ పాల్గొన్నారు.

ఫోక్సో కేసులో నిందితునికి 20ఏళ్ల జైలు శిక్ష

- రూ.50 వేల జరిమానా
- బాధితురాలికి రూ.5 లక్షల పరిహారం



నవతెలంగాణ-నారాయణపేట

ఫోక్సో కేసులో నేరం నిరూపణ అయినందున నారాయణపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా ఫస్ట్ ట్రాక్ పోక్సో కోర్టు ఇన్‌చార్జ్ మహమ్మద్ అబ్దుల్ రఫీ బుధవారం 20.11.2024న నిందితునికి 20ఏళ్ళ కఠిన కారాగార శిక్ష, రూ.50వేల జరిమానా విధిస్తూ, బాధితురాలికి రూ.5లక్షల పరిహారం ఇవ్వాలని తీర్పు ఇవ్వడం జరిగిందని ఎస్పీ యోగేష్ గౌతమ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. నారాయణపేట జిల్లా కోస్గి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక గ్రామానికి చెందిన మైనర్ బాలిక వయస్సు(14) 9వ తరగతి చదువుతున్న అమ్మాయిని ప్రేమిస్తున్నానని మాయ మాటలు చెప్పి మహబూబ్ నగర్‌కు చెందిన గోనెల తరుణ్ కుమార్ తండ్రి శ్రీనివాసులు, వయస్సు 21 సం.లు వృత్తి ఆటో డ్రైవర్ అనే వ్యక్తి తరచుగా వాళ్ల అమ్మమ్మ వాళ్ల ఊరైన మా ఊరికి వస్తూ మా అమ్మాయితో చనువుగా ఉండటంతో అతనిని పలుమార్లు హెచ్చరించడం జరిగింది. తేది 30.05.2023న అర్ధరాత్రి మా ఇంటి పై మా పిల్లలు, మేము పడుకుని ఉండగా మా అమ్మాయిని పెళ్లి చేసుకుందం రా అని చెప్పి బలవంతంగా ఆటోలో ఎక్కించుకొని కోస్గి నుంచి హైదరాబాద్‌లోని లంగర్ హౌస్ తీసుకెళ్లి అక్కడ ఒక రూమ్‌లో ఉంచి మా కూతురుని బలవంతంగా శారీరకంగా అనుభవించి మోసం చేసిన వ్యక్తిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు.. తేదీ.31.5.2023 కోస్గి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా అట్టి ఫిర్యాదుపై అప్పటి ఎస్సై శ్రీనివాసులు కేసు నమోదు చేశారు. అప్పటి సీఐ జనార్ధన్ ఇన్వెస్టిగేషన్ చేసి కోర్టులో ఛార్జ్ షీట్ నమోదు చేయగా ప్రస్తుత సీఐ దస్రు నాయక్, ఎస్సై బాలరాజుల ఆదేశాల మేరకు.. కోర్టు లైజనింగ్ అధికారులు ఏఎస్ఐలు బాలకృష్ణ, కృష్ణయ్య గౌడ్, సీడీఓలు జే.విజయ్ కుమార్, ఎం.విజయ్ కుమార్, శేఖర్‌లు సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆకుల బాలప్ప కోర్టులో వాదనలు వినిపించగా నేరస్తునిపై నేరం నిరూపణ అయినందున నారాయణపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా ఫస్ట్ ట్రాక్ పోక్సో కోర్టు ఇన్‌చార్జ్ మహమ్మద్ అబ్దుల్ రఫీ బుధవారం 20.11.2024న నిందితునికి 20ఏళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.50 వేల జరిమానా విధిస్తూ, బాధితురాలికి రూ.5 లక్షల పరిహారం ఇవ్వాలని తీర్పు ఇవ్వడం జరిగిందని ఎస్పీ తెలిపారు. కేసులో నిందితునికి శిక్ష పడడంలో బాగా పనిచేసిన పోలీస్ అధికారులు సిబ్బందిని పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను ఎస్పీ అభినందించి త్వరలో రివార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. నారాయణపేట జిల్లా పరిధిలో ఎవరైనా మహిళలను, అమ్మాయిలను వేధిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

మహిళా శక్తి క్యాంటీన్‌ను సందదర్శన



నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద గల ప్రభుత్వ చిన్న పిల్లల ఆస్పత్రి పక్కన ఇటీవలే స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి ప్రారంభించారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను బుధవారం జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి సందర్శించారు. ఎవరూ ఊహించని విధంగా ఒక సామాన్య కస్టమర్‌గా వచ్చారు. క్యాంటీన్ నిర్వహకులు, అక్కడి ప్రజలు ఆశ్చర్యానికి లోనయ్యారు. క్యాంటీన్‌కి వచ్చిన శివకుమార్ రెడ్డి ముందుగా క్యాంటీన్ వంటగదిని పరిశీలించారు. అనంతరం క్యాంటీన్‌లో మామూలు కస్టమర్‌గా అక్కడున్న వగ్రాణి, బజ్జి, పెరుగన్నం తిని బాగున్నాయని క్యాంటీన్ నిర్వహకులను అభినందించారు. రోజు ఇలాగే నాణ్యమైన వంటకాలను వండి విక్రయించాలని సూచించారు. రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి మహిళలు స్వయం ఉపాధి సాధించి, వాళ్ల కాళ్ళ మీద వాళ్ళే నిలబడి, ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో మహిళలు వ్యాపారం చేసుకునేందుకు రుణాలు మంజూరు చేస్తున్నారని, వాటిని మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వా లంబన దిశగా ముందుకు సాగాలని సూచించారు. నారాయణపేటలో ప్రారంభించిన మహిళా శక్తి క్యాంటీన్‌ను ఆదరించాల్సిన అవసరం ఉందని, జిల్లా ప్రభుత్వ కార్యాలయాలకు చెందిన అధికారులు ఏమైనా సభలు, సమావేశాల సందర్భంగా అల్పాహార, భోజనాల ఆర్డర్లను మహిళా శక్తి కాంటీన్ల నిర్వాహలకు ఇచ్చి ప్రోత్సహించాలని ఆయన కోరారు. తనతో పాటు అల్పాహారం తిన్న నలుగురి బిల్లును కే. శివకుమార్ రెడ్డి చెల్లించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ సదాశివ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బండి వేణుగోపాల్, కౌన్సిలర్ సలీం, కాంగ్రెస్ నాయకులు గందే చంద్ర కాంత్, కోట్ల రవి పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుల సంఘం
పేట నియోజకవర్గ కన్వీనర్‌గా ఆశిరెడ్డి

నవతెలంగాణ - నారాయణపేట

తెలంగాణ ఉద్యమకారుల సంఘం నారాయణపేట నియోజకవర్గం కన్వీనర్‌గా ఆసిరెడ్డిని నియోజకవర్గం తెలంగాణ ఉద్యమకారులు బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సంఘం అధ్యక్షులు శ్రీశైలం, పేట జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు సరాఫ్ నాగరాజ్, మహబూబ్‌నగర్ జిల్లా ఉద్యమ కారుల సంఘం అధ్యక్షులు కృష్ణ ముదిరాజ్, కోయిలకొండ మండల ఉద్యమకారుల సంఘం అధ్యక్షులు జావిద్, స్టాంప్ రాంరెడ్డి, దామరగిద్ద వెంకట్రాములు, చెట్టు క్రింది సాయిలు, గంజాయి సతీష్, మడివాల కృష్ణ, మోహన్ రజక్, గౌరి శంకర్, గూనిరాము తదితరులు ఉన్నారు.

మాలల ఐక్యత వర్ధిల్లాలి

నవ తెలంగాణ - క్రిష్ణా

మాలల హక్కులు, ప్రయోజనాల పరిరక్షణకు మాలలు రాజకీయాలకు అతీతంగా సింహగర్జన సభకు హాజరుకావాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు బైరంపల్లి నారాయణ కోరారు. మాగనూరు మండల అంబేద్కర్ చౌరస్తాలో మాలల సింహ గర్జన పోస్టర్‌లను విడుదల చేసి మాట్లాడారు. డిసెంబర్ 1న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగే మాలల సింహగర్జనకు కదలి రావాలంటూ ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జాగో మాల చలో హైదరాబాద్ నినాదంతో మాలలు రాష్ట్రంలో రెండో అతిపెద్ద కుల జనా భా మాలలదేనని, 30లక్షలు మంది మాలలు ఉన్నారన్నారు. మాలల హక్కులు, ప్రయోజనాల పరిరక్షణకు మాలలు రాజకీయాలకు అతీతంగా సింహగర్జన సభకు హాజరుకావాలని కోరారు. మాలలంతా ఏకమై మరో ఉద్యమానికి నాంది పలకండి రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ ఉంటే చూస్తూ ఊరుకోవద్దు మన హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమించడం బాబాసాహెబ్ అంబేద్కర్ వారసులుగా రాజ్యాంగ హక్కులు కాపాడుతూనే మాలల ఆత్మగౌరవాని కాపాడుకునే ఉద్యమంలో భాగస్వామ్యం అవ్వాలని కోరారు. కార్యక్రమంలో మాలమహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి నరసింహులు, మండల అధ్యక్షులు సగర మధు, రమేష్, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పత్తి రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వాలి

నవతెలంగాణ - మక్తల్

స్వామినాథన్ సిఫారసుల ప్రకారం.. పత్తి పండించిన రైతులకు రూ.18.500 గిట్టుబాటు ధర కింద ఇవ్వాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా అధ్యక్షులు భగవంతు డిమాండ్ చేశారు. ఏఐపీకేఎస్, ఏఐపీకెఎంఎస్, సీపీఐ(ఎంఎల్)మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం మక్తల్ నియోజకవర్గ పరిధిలోని విజయ కాటమిన్ మిల్లు, వినాయక కాటన్ మిల్‌లను పరిశీలించారు. పత్తి అమ్మడానికి వచ్చిన రైతులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. సీసీఐ కొనుగోలు కేంద్ర అధికారులతో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈ ఏడాది ఖరీఫ్ పంటలన్నింటికీ స్వామినాథన్ సిఫారసుల ప్రకారం.. సమగ్ర ఖర్చుల ప్రతిపాదిక కనీసం మద్దతు ధరలు నిర్ణయించి ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు విస్తృతంగా ఏర్పాటు చేసి కొనుగోలు అన్ని జిల్లాల వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. సీసీఐ నిర్ణయించిన రూ.7.521 ధర తప్పకుండా అమలు చేయాలని కోరారు. లేనిపక్షంలో కలెక్టర్, జిల్లా వ్యవసాయ అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐపీకేఎస్ జిల్లా అధ్యక్షులు భగవంతు ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి, జీజీ కృష్ణయ్య, నాయకులు బాబు, అంజప్ప, వెంకటేష్, రాజు, ఏఐపీకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు ఏ.సలీం, జిల్లా సహాయ కార్యదర్శి కనకరాయుడు, నాయకులు లింగప్ప, రాజు, సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ పార్టీ జిల్లా నాయకులు ఎస్.కిరణ్, రైతులు గుర్రాల నరసింహులు, బోర్ర బాలప్ప, హోటల్ శివ తదితరులు పాల్గొన్నారు.



టీడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వ నమోదు



నవతెలంగాణ-నారాయణపేట

జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో బుధవారం టీడబ్ల్యూజేఎఫ్ నూతన సభ్యత్వ కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని కొందరు జర్నలిస్టులు టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయకుమార్, పేట జిల్లా అధ్యక్షులు ఏ.వెంకట్రాములు సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయకుమార్ మాట్లాడుతూ ఈనెల చివర్లో జరిగే జిల్లా రెండో మహాసభలు విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ప్రతి ఒక్క జర్నలిస్టు హక్కులపై నిరంతరం పోరాడే యూనియన్ టీడబ్ల్యూజేఎఫ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ కార్యదర్శి నారాయణ, క్యాషియర్ లింగప్ప, రఫీ, లొట్టి శీను, మాధవ్, కథలప్ప, సోఫీ, జిల్లాలోని కొంతమంది జర్నలిస్టులు నూతనంగా సభ్యత్వం తీసుకున్న గద్దె గూడెం యాదన్న, నూతన మిత్రులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు దొందు దొందే

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ



నవతెలంగాణ-నారాయణపేట

రేవంత్ పాలన అప్పుడే నిరంకుశ కేసీఆర్ పాలనను తలపిస్తోందని, నిరంకుశ, నియంతృత్వ పరిపాలన కెసిఆర్ పరిపాలనకు ప్రజలు స్వస్తి చెప్పి తెలంగాణ కాంగ్రెస్‌కు పట్టం కట్టితే ప్రజా శ్రేయస్సును మరచి రేవంత్ తన పరిపాలన కొనసాగిస్తున్నట్లు కనిపిస్తోందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ, టి.సాగర్ విమర్శించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో పార్టీ కార్యకర్తల సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రజలకిచ్చిన 6 గ్యారంటీల హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మూసీ నది సుందరీ కరణలో పెద్దలను విడిచి పేదల మీద ప్రభుత్వం తన ప్రతాపాన్ని చూపిస్తుందని విమర్శించారు. లగచర్లలో 1,374 ఎకరాల సారవంతమైన వ్యవసాయ భూమిని పరిశ్రమల పేరుతో రైతుల నుంచి బలవంతంగా లాక్కొనే ప్రయత్నాన్ని ప్రభుత్వం మానుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏది చేసినా ప్రజలను ఒప్పించి మెప్పించి పనిచేయాలని కోరారు. తెలంగాణ ఆవిర్భావించి 10 సంవత్సరాలు రాష్ట్రంలో ఏ కొక్కరికి ఇల్లు, ఇల్ల స్థలాలు అందలేదని రేషన్ కార్డులు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుకు వెంటనే పూనుకోవాలని లేనిపక్షంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించారు. అన్ని విధాలుగా వెనుక బాటుకు గురవుతున్న నారాయణపేట జిల్లాను సమగ్రంగా అభివృద్ధి చేయాలని అందుకు నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని, కృష్ణ వికారాబాద్ రైల్వేలైన్‌ను వెంటనే ప్రారంభించాలని కోరారు. కార్యక్రమానికి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జి.వెంకట్రామ రెడ్డి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్, బలరాం, అంజిలయ్య గౌడ్, పుంజ నూరు ఆంజనేయులు, జిల్లా నాయకులు గోవిందరాజు, జోషి, బాలప్ప, బొమ్మన్ పాడు బాల్‌రామ్, శివకుమార్, కాశప్ప నరహరి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోవాలి

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్

నవతెలంగాణ-నారాయణపేట

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోవాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ హితవు పలికారు. బుధవారం సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఎస్సార్ గార్డెన్‌లో జరిగిన జిల్లాస్థాయి కార్మిక సదస్సులో ఆయన ముఖ్య వక్తగా హాజరై ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలతో కార్పొరేట్ శక్తులే ప్రయోజనం పొందుతున్నాయన్నారు. కార్మికులకు రైతులకు సామాన్య ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు కార్మిక కోడ్‌ల వల్ల కనీస వేతనం, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత, 8గంటల పనిదినం, ట్రేడ్ యూనియన్ హక్కులు అగమ్యగోచరంగా మారనున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైన బీజేపీ పాలిత ప్రాంతాలలో కార్మికులు పోరాడి సాధించుకున్న 8గంటల పనిదినం రద్దుచేసి 12గంటల పని దినాన్ని అమలులోకి తీసుకొచ్చారని ఆందోళన వ్యక్తం చేశారు. అన్ని పంటలకు మద్దతు ధర వ్యవసాయ ఖర్చుకు 50శాతం అదనంగా జోడించి అమలు చేయాలన్నారు. రుణమాఫీ చట్టం చేయాలని అనేక సంవత్సరాలుగా రైతులు పోరాడుతున్న రైతు ప్రేమ అని చెప్పుకుంటున్న మన ప్రధాని నరేంద్ర మోడీ పట్టించుకోవడంలేదని విమర్శించారు. అందుకే దేశవ్యాప్తంగా కార్మిక కర్షకులు ఐక్యతతో ఈనెల 26న పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేయనున్నమని తెలిపారు. ఈ నిరసనలో కార్మిక వర్గం ఐక్యమత్యంతో పాల్గొని నరేంద్ర మోడీ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను నిరసించాలని కోరారు. కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు, పెన్షన్ రూ.10వేలు అందించాలని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటు కరణ ఆపాలని, తమ నిజమైనా దేశభక్తిని చాటుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. చేతల్లో బహుళ జాతి కంపెనీలకు సేవలు చేస్తూ మాటల్లో మాత్రం దేశభక్తి గురించి గొప్పలు చెబుతున్నారని విమర్శించారు. అంగన్వాడీ, ఆశ, మధ్యాహ్నం భోజన కార్మికులు, క్షేత్ర సహాయకులు, వివోఏలు తదితర పథకాలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం అమలు చేయకుండా శ్రమ దోపిడికి ప్రభుత్వాలే పాల్పడుతున్నాయని విమర్శించారు. ఈ సదస్సులో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు వెంకట్రామ రెడ్డి, జిల్లా కార్యదర్శి బాల్‌రామ్ ప్రసంగించారు. సదస్సుకు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయులు అధ్యక్షత వహించారు. అనంతరం సీఐటీయూ జిల్లా నేతలు జోషి, గోవింద రాజు, బొమ్మన్ పాడ్ బలరాం మాట్లాడారు. కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు శశికళ, ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షులు గౌరమ్మ, క్షేత్ర సహాయకుల సంఘం జిల్లా కార్యదర్శి భీంశప్ప, వివోఎల జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా నాయకురాలు వెంకటమ్మ, సుశీలమ్మ, ఆటో యూనియన్ జిల్లా నేత హనుమంతు, ఉద్యోగ కార్మికులు పాల్గొన్నారు.



కేంద్ర ప్రభుత్వ రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతి ఘటిద్దాం



నవతెలంగాణ-నారాయణపేట

నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సంయుక్త కిసాన్ మోర్చ జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ రైతు వ్యవసాయ కార్మిక సంఘాల రాష్ట్ర పిలుపులో భాగంగా బుధవారం కరపత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ఏఐపీకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.యాదగిరి సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జి.వెంకట్రామా రెడ్డి మాట్లాడుతూ కేంద్ర పాలకుల కార్పొరేట్ అనుకూల ఆర్థిక విధానాల వల్ల దేశ ప్రజలు, రైతులు కార్మికులు అనేక కష్టాలను ఎదుర్కొంటున్నారని, తీవ్రంగా నష్టపోతున్నారు. అన్ని పంటలకు మద్దతు ధర వ్యవసాయ ఖర్చులకు 50శాతం అదనంగా జోడించి అమలు చేయాలని, రుణమాఫీ చట్టం చేయాలని అనేక సంవత్సరాలుగా రైతులు పోరాడుతున్నారన్నారు. మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు కార్మిక కోడ్స్ వల్ల కనీస వేతనం ఉద్యోగ భద్రత సామాజిక భద్రత 8గంటల పని దినం దినం ట్రేడ్ యూనియన్ హక్కు వంటి హామీలను రద్దు చేస్తున్నారు. ఈ నాలుగు లేబర్ కోడ్ ను రద్దు చేయాలని కార్మిక సంఘాలు సంవత్సరాలుగా పోరాడుతున్నాయి. కేంద్ర బీజేపీ ప్రభుత్వ రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ ఈనెల 26న నిరసన కార్యక్రమాలను దేశవ్యాప్తంగా నిర్వహించాలని ఎస్‌కేయం, కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. పంట ఖర్చు పెరుగుతున్న 12:15 శాతం కంటే అధికంగా ద్రవ్యోల్బణం పరిస్థితుల్లో నిత్యవసర వస్తువులను కొనుగోలు చేయలేని దుస్థితి కొనసాగుతుంది. అయినా పంట మద్దతు ధరలను ప్రతి సంవత్సరం 2-7 శాతం మాత్రమే కేంద్ర ప్రభుత్వం పెంచుతుంది. 2024-25 సంవత్సరానికి 5.35 శాతం పెంచి వారికి క్వింటాలుకు రూ.2,300 మద్దతు ధరను నిర్ణయించింది. కానీ మద్దతు ధరలను అమలు చేయడం లేదన్నారు.

అన్ని పంటల ఉత్పత్తి ఖర్చులకు 50శాతం కలిపి మద్దతులను ప్రకటించాలి. చట్టబద్ధ కొనుగోలు హామీ ఇవ్వాలి. లేబర్ నాలుగు కోడ్‌లను రద్దు చేయాలి. కాంటాక్ట్ విధాన్ని నిషేధించాలి. రైతులందరికీ పూర్తిగా పంట రుణాలను మాఫీ చేయాలి. కనీస వేతనం నెలకు రూ.26 వేల పెన్షన్ రూ.10 వేలు అందరికీ ఇవ్వాలి. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటు కరణ ఆపాలి రక్షణ రైల్వే ఆరోగ్యం విద్య విద్యుత్ ప్రవేటికరించవద్దు. గృహాలకు ఉచిత విద్యుత్తు 300 యూనిట్స్ వరకు ఇవ్వాలి. స్మార్ట్ మీటర్లను పెట్టవద్దు అని డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, జిల్లా అధ్యక్షులు బాలప్ప, ఏఐపీకేఎంఎస్ జిల్లా కార్యదర్శి ప్రశాంత్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్, జిల్లా అధ్యక్షులు ఆశప్ప, టీయూసీఐ జిల్లా కార్యదర్శి బి. నరసింహ, ఏఐపీకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్రాములు, జిల్లా కోశాధికారి హాజీ మలాంగ్, తాయప్ప, పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు రామకృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరహరి, పీవైఎల్ నాయకులు మధు, లాలుప్రసాద్, రాజు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ పాయిజన్

- 100 మంది విద్యార్థులకు అస్వస్థత
- నలుగురి పరిస్థితి విషమం
- తల్లిదండ్రుల ఆగ్రహం
- పరామర్శించిన ఎమ్మెల్యే, జిల్లా విద్యాధికారి



నవతెలంగాణ-క్రిష్ణా

ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ అయ్యి 100 మంది విద్యార్థులకు అస్వస్థతకు గురైన ఘనటన బుధవారం మాగనూరు మండలంలో చోటుచేసుకుంది. ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనంలో సిబ్బంది పెట్టిన అన్నం, పప్పు, గుడ్లను తిన్న కొద్దిసేపటికి విద్యార్థులకు కడుపు నొప్పితో విరోచనాలు, వాంతులకు గురయ్యారు. మరికొంత విద్యార్థులు స్పృహ లేకుండా పడిపోయారు. విద్యార్థులు అస్వస్థకు గురైన సమాచారాన్ని విద్యార్థుల తల్లిదండ్రులకు ఇవ్వలేదు. అదే పాఠశాలకు చెందిన ఓ ఉపాధ్యాయుడు తల్లిదండ్రులకు ఎవరికి తెలియకుండా కొందరిని ఆస్పత్రికి తరలించారు. మరికొందరిని పాఠశాలలోనే చికిత్స అందించారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తూ పాఠశాలకు వెళ్లి చూడగా పిల్లలు నిస్పృహలో ఉండడం చూసి చలించారు. వెంటనే పక్కనే ఉన్న ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి విద్యార్థులను తీసుకువెళ్లి చికిత్సను అందించారు. కొందరిని మక్తల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అనిల్, ప్రియాంక, నందిని విద్యార్థుల పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స నిమత్తం మహబూబ్‌నగర్ జనరల్ ఆస్పత్రికి తరలించారు. విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయాన్ని తెలుసుకున్న మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘని వారిని పరామర్శించారు. వారి తల్లితండ్రులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఉపాధ్యాయులను, వంట సిబ్బందిని వెంటనే సస్పెండ్ చేయాలని విద్యార్థులు తల్లిదండ్రులు డిమాండ్ చేశారు.





సర్వే వివరాల నమోదులో అపరేటర్ల పాత్ర కీలకం

- అదనపు కలెక్టర్



నవతెలంగాణ -నారాయణపేట

సమగ్ర కుటుంబ ఇంటి సర్వే వివరాల నమోదులో డాటా ఎంట్రీ ఆపరేటర్ల పాత్ర కీలకమని జిల్లా అదనపు కలెక్టర్ బేన్ షాలం అన్నారు. బుధవారం జిల్లా కేంద్రానికి సమీపంలోని వృత్తి నైపుణ్య అభివృద్ధి కేంద్రంలో సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే వివరాల నమోదుపై జిల్లాలోని మీసేవ, కామన్ సర్వీస్ సెంటర్, తహసీల్దార్, ఎంపీడీవో, మున్సిపాలిటీ కార్యాలయాల్లో పని చేసే డాటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడుతూ జిల్లాలో సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే వంద శాతం పూర్తయిన తర్వాత సర్వే ఫారంలోని వివరాలను కంప్యూటర్లలో నమోదు చేయాల్సి ఉంటుందని తెలిపారు. వివరాల నమోదులో ఆపరేటర్లు ఎలాంటి తప్పులకు ఆస్కారం ఇవ్వరాదన్నారు. నమోదు ప్రక్రియ ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్ల సమక్షంలోనే జరుగుతుందన్నారు. ఆపరేటర్లు సర్వే ఫారంలో ఏం ఉంటే ఆ వివరాలనే నమోదు చేయాలన్నారు. కుటుంబ వివరాల నమోదును ఆపరేటర్లు గోప్యంగా ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో ఈడీఎం విజయ్ సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే ఫారాల ఎంట్రీ విధానాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆపరేటర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో సీపీఓ యోగానంద్, శ్రీదేవి, డీపీఓ కృష్ణ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన



నవతెలంగాణ -నారాయణపేట

దామరగిద్ద మండలంలోని క్యాతన్‌పల్లి గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం డీఎస్పీ నల్లపు లింగయ్య సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించి రైతులు, కొనుగోలు నిర్వాహకులతో మాట్లాడారు. ధాన్యం తేమ పరిశీలన రైతులకు అర్థమయ్యేలా వివరించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బంది కలగకుండా సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు విషయంలో ఇతరుల మాటలు నమ్మి రైతులు ఆందోళనకు గురికావదన్నారు.. సమస్య ఉంటే సంభందిత అధికారులకు తెలిపి పరిష్కరించుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలులో రైతులను మోసం చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు ధాన్యం రోడ్లపై అరబోయడం వల్ల రాత్రి వేళ ప్రమాదాలు జరుగుతున్నాయని, రోడ్లపై ధాన్యం ఆరబోయవద్దని రైతులకు సూచించారు. డీఎస్పీ వెంట ఎస్సై రాజు తదితరులు ఉన్నారు.

వ్యవసాయ కూలీలకు జీవన భృతి ఇవ్వాలి



నవతెలంగాణ- ఊట్కూర్

వ్యవసాయ కూలీలందరికీ జీవన భృతి తక్షణమే ఇవ్వాలని ఏఐపీకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్కోటి చేనప్ప డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని పులిమామిడి గ్రామంలో అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి రూ.12వేల జీవన భృతి ఇస్తామని హామీ ఇచ్చిందన్నారు. ఇచ్చిన హామీ మేరకు వ్యవసాయ కార్మికులకు నెలకు రూ.2వేల చొప్పున సంవత్సరానికి రూ.24 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కూలీలు ఏడాది పొడవునా పని దొరకక వలస వెళ్తున్నారన్నారు. వారికి జీవన భద్రత లేదన్నారు. అందుకే బీమా కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గిట్టుబాటు ధర లేక రైతాంగం దేశవ్యాప్తంగా తమ పంటల గిటుబాటు ధరలకై సంయుక్త కిసాన్ మోర్చా ఎస్ కే ఎమ్ దేశోక్త ఉద్యమం చేస్తుందన్నారు. మండల కేంద్రాల్లో జరిగే కార్యక్రమానికి విజయవంతం చేయాలని అలాగే జిల్లా కేంద్రంలో జరిగే ధర్నాలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు సుందరి వెంకటేష్ నరసింహులు తిమ్మప్ప ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ 5

సమగ్ర తెలుగు దినపత్రిక

జోగులాంబ-గద్వాల

గురువారం | నవంబర్ 21, 2024 | www.navatelangana.com

బడిఈడు పిల్లలు బడిలో ఉండాలి

- జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారిణి



నవతెలంగాణ - గట్టు

బడీడు పిల్లలు బడిలో ఉండాలని జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారిణి డాక్టర్ ప్రియాంక అన్నారు. బుధవారం గట్టు మండలంలోని చాగదోణ గ్రామంలో అధికారులు పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలు చదువుకుంటే మంచి భవిష్యత్ ఉంటుందని, తల్లిదండ్రులు పిల్లలను విధిగా పాఠశాలకు పంపాలని సూచించారు. కలెక్టర్ బీ.ఎం. సంతోష్ ఆదేశాల మేరకు..అధికారులు గట్టు మండలం చాగదోణ గ్రామంలో బడి మానేసి పని చేస్తున్న పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులతో మాట్లాడారు. ఈ సందర్భంగా 14 ఏళ్లలోపు బాలబాలికలు తప్పనిసరిగా బడిలో ఉండాలని, వారి చే పనులు చేయిస్తే చట్టమైన చర్యలు ఉంటాయని అన్నారు. బడిమానేసిన విద్యార్థులను గుర్తించి, తిరిగి బడిలో చేర్పించారు. 10వ తరగతి విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ వంటి విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో డీసీపీఓ నరసింహా, హెడ్ మాస్టర్ మోహన్ రెడ్డి, డిస్ట్రిక్ట్ మిషన్ కో ఆర్డినేటర్ జ్యోత్స్న పాల్గొన్నారు.

మొబైల్ మహమ్మారికి దూరంగా ఉండండి

- సీఐ టాటాబాబు



జోగులాంబ గద్వాల :

విద్యార్థులు మొబైల్ మహమ్మారికి దూరంగా ఉండాలని సీఐ టాటా బాబు సూచించారు. వడ్డేపల్లి మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంవీ ఫౌండేషన్, హెచ్ఎం ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా పురపాలకలో ర్యాలీ నిర్వహించి అనంతరం పాఠశాలలో వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాంతినగర్ సీఐ టాటాబాబు హాజరై మాట్లాడారు. ఉన్నత చదువులు, బాల్య వివాహాలు, చట్టాలు, షోషల్ మీడియా, మొబైల్ వాడకం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. పురపాలక కమిషనర్ రాజయ్య మాట్లాడుతూ విద్యార్థులకు మంచి భవిష్యత్ ప్రణాళిక ఏర్పాటు చేసుకొని చదవాలని, చేడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. ఎంఈఓ నర్సింహ మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో విద్యార్థులు, ఉపాధ్యాయులు చెప్పిన ప్రకారంగా చదువుకుంటే వారు భవిష్యత్‌లో సొంత నిర్ణయాలు తీసుకొని మంచి స్థాయిలో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎం వెంకటేశ్వర రావు,ఎంవీ ఫౌండేషన్ మండల కోఆర్డినేటర్ హన్మిరెడ్డి, సీఆర్‌పీఎఫ్ సభ్యులు నర్సింహులు, సుధాకర్, రిటైర్డ్ ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం రామ్మోహన్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

టెట్ దరఖాస్తు గడవు పొడిగించాలి

- కొమ్మల ప్రవీణ్ రాజ్



నవతెలంగాణ - గట్టు

టెట్ 2024 గడువును పొడిగించాలని తీన్మార్ మల్లన్న జోగులంబ గద్వాల జిల్లా అధ్యక్షులు కొమ్మల ప్రవీణ్ రాజ్ డిమాండ్ చేశారు. బుధవారం గట్టు మండలంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బుధవారంతో టెట్ 2024 దరఖాస్తు గడువు ముగియనున్నదని, సర్వర్ ఇబ్బందుల కారణంగా ఇప్పటివరకు చాలామంది నిరుద్యోగులు దరఖాస్తులు చేసుకోలేక పోయారన్నారు. టెట్‌కు దరఖాస్తు చేసుకోవడానికి తక్కువ సమయం ఇవ్వడం ద్వారా చాలామంది నిరుద్యోగులు డబ్బులు అడ్జస్ట్ కాలేక చేసుకోలేకపోయారని అన్నారు. టెట్ దరఖాస్తు గడువును వచ్చేనెల 15వ తేదీ వరకు పొడిగించాలని కోరారు.జోగులంబ గద్వాల జిల్లాలోని నియోజక వర్గాలలో టెట్‌కు ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగులకు ప్రభుత్వం ఉచిత కోచింగ్ ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీం జోగులాంబ గద్వాల జిల్లా కో కన్వీనర్ నీల నరసింహులు, కేటీ దొడ్డి మండల కన్వీనర్ తిరుమలేష్ పాల్గొన్నారు.

ఇంటింటి కుంటుంబ సర్వేపై సమీక్ష

నవతెలంగాణ - మల్దకల్

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఇంటింటి కుటుంబ సర్వేపై బుధవారం సమావేశం నిర్వహి ంచారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా స్పెషలాఫీసర్ కాంతమ్మ పా ల్గొని మండలంలోని ఆయా గ్రామాలలో నిర్వహించిన ఇంటింటి సర్వేపై సర్వే ఆఫీసర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ కాంతమ్మ మాట్లాడుతూ ఏ ఏ ఊర్లో ఇంకా ఎన్ని ఇండ్లు మిగిలి ఉన్నాయో దానికి సంబంధించిన వివరాలను తెలుపాలని సర్వే ఆఫీసర్లను అడిగారు. కొన్ని ఊర్లలో మాదాసి కురువ కులానికి చెందినవారు మేము మాదాసి కురువ అని రాస్తేనే సర్వే వివరాలు చెప్తామని, లేని పక్షంలో సర్వే వివరాలు చెప్పడం లేదని సర్వే ఆఫీసర్లు ఆమెకు తెలిపారు. ఇప్పటివరకు సర్వే నిర్వహించిన రిపోర్ట్‌ను సర్వే పూర్తయిన తర్వాత ఆన్‌లైన్ చేసేందుకు సూపర్‌వైజర్లకు క్లుప్తంగా వివరించారు. ఈ సమావేశంలో ఆయా గ్రామాల సర్వే ఆఫీసర్లు , సీనియర్ అసిస్టెంట్లు, సూపర్‌వైజర్లు , ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి , రాజశేఖర్ , సూర్య ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆకస్మికంగా పాఠశాలల తనిఖీ



నవతెలంగాణ - మల్దకల్

మండలంలోని ఆయా గ్రామాల్లోని పాఠశాలలను బుధవారం ఎంఈఓ సురేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులు మత్తు పదర్థాలకు దూ రంగా ఉంటామని, చర వాణిని మంచి విషయముల కోసం ఉపయో గిస్తా మని ఇతరులకు సహాయం చేసే విధముగా ప్రవర్తిస్తామని ప్రతిజ్ఞ చేయి ంచారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సందర్శించి ఉపాధ్యాయుల బోధన,విద్యార్థుల అభ్యాసనాభివృద్ధిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులకు తాగునీటి సౌకర్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసు కోవాలని అన్నారు. మధ్యాహ్న భోజనం మెను ప్రకారం అందించాలని సూచి ంచారు. తాటికుంట ఉన్నత పాఠశాల సందర్శించి పదవ తరగతి విద్యార్థులు మంచి మార్కులు సాధించడానికి సమయం వృథా చేయకుండా ఒక ప్లాన్ ప్రకారం.. చదివి మంచి మార్కులు సాధించాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎఫ్ఆర్ఎస్ హాజరు శాతం..

వాటి స్థితిగతుల రిపోర్టులపై రివ్యూ

నవతెలంగాణ - ధరూర్

గద్వాల జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం జిల్లా సెక్టోరియల్ అధికారి శాంతిరాజు ధరూరు, కేటీదొడ్డి మండల వనరుల కేంద్రాన్ని బుధవారం సందర్శించారు. ఇందులో భాగంగా మండలంలోని పాఠశాలలో యుడైస్ ప్లస్ , అపార్ అనగా విద్యార్థి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గుర్తింపు సంఖ్య గల నెంబరు గురించి విద్యార్థుల హాజరుకు సంబంధించిన ఎఫ్ఆర్ఎస్ హాజరు శాతం వాటి స్థితిగతులు అన్ని రిపోర్టులపై రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ రివ్యూ మీటింగ్‌లో రెండు మండలాల ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్‌లు, సీసీఓలు , సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో..నందిన్నె కాంగ్రెస్ నాయకులు

గరిగడ్డిమండలంలో నందిన్నె గ్రామానికి చెందినతోక నర్సింహులు కూతురు వివాహ వేడుకల్లో మాజీ ఎంపీటీసీ, ఆంజనేయులు,నందిన్నె మహాదేవ్, రంగనాథ్, భీమయ్య, పాంటప్ప, కర్రె అంజినప్ప తదితరులు హాజరై నూతన దంపతులకు అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ - గట్టు

మండల కేంద్రంలోని అంబా భవానీ ఉత్సవాల సందర్భంగా ఆలయంలో బుధవారం ఉదయం 5 గంటలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదానం, రాత్రి 11 గంటలకు రథోత్సవం నిర్వహించినట్లు తెలిపారు. గతంలో మాదిరిగా ఈ సంవత్సరం కూడా బసోది వెంకటేశ్వర్లు కోడుమూరు అన్నదానం నిర్వహిస్తున్నారని తెలిపారు. ఆయనతో పాటు కుటుంబ సభ్యు లందరికీ అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళ ఉండాలని మనస్ఫూర్తిగా వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ కే సమాజ్ ఆలయం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నిందితుల అరెస్ట్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగులాంబ గద్వాల జిల్లా మద్యనిషేధ ఎక్సైజ్ అధికారి విజయ భాస్కర్ రెడ్డి ఆదేశాలతో మంగళ వారం రాత్రి అయిజ పట్టణ శివారులో(రాయచూర్ నుంచి కర్నూలు రోడ్డు లో) ఇద్దరు వ్యక్తులు మహీంద్రా స్కార్పియో వాహనంలో (06) లీటర్ల నకిలీ(spurioius) మద్యం తరలిస్తుండగా గద్వాల స్టేషన్ ఎక్సైజ్ అధికారులు పట్టుకున్నారు. స్కార్పియో వాహనం సీజ్ చేసి మొత్తం 4 నిందితుల మీద కేసు నమోదు చేశారు. అందులో ఒక నిందితున్ని అరెస్టు చేయగా ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నారు. అరెస్టు చేయబడిన నిందితుడు ఈడిగా చిన్న ఊరుకుంద గౌడ్ , పరారీలో ఉన్న నిందితులు బోయ రవి నాయుడు తండ్రి చిన్న వెంకట్రాములు , ఈడిగా పెద్ద ఉరుకుంద తండ్రి నర్సింహులు, బోయ బీమేష్ నాయుడు తండ్రి చిన్న వెంకట్ రాములు నిందితులు అందరూ గట్టు మండలంలోని తుమ్మలపల్లి గ్రామానికి చెందిన వారని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గద్వాల ఎక్సైజ్ సీఐ గణపతి రెడ్డి, ఎస్ఐలు వెంకటేష్ , వీరేశలింగం పాల్గొన్నారు.

ప్రజాపాలన కళాయాత్రను..

విజయవంతం చేయాలి : కలెక్టర్



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలను పురస్క రించుకుని జిల్లాలో నిర్వహిస్తున్న ప్రజాపాలన కళా యాత్రను విజయవంతం చేయాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ సూచించారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల బృందం డిసెంబర్ 07 వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని పట్టణాలు, మండల కేంద్రాలు, మేజర్ గ్రామపంచాయతీలలో సాంస్కృతిక ప్రదర్శనలు ఇవ్వనుంది. జిల్లా పౌర సంబంధాల అధికారి ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక కళాయాత్ర ప్రదర్శనల కోసం వాహనాన్ని ప్రత్యేకంగా ఫ్లెక్సీ బ్యానర్లతో సిద్ధం చేయగా, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ మంగళవారం జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఇందులో భాగంగా బుధవారం ధరూర్ మండలంలోని భూరెడ్డి పల్లి, మర్లబీడు, ధరూర్ మండల కేంద్రంలో స్థానిక తహసీల్దార్ మం గమ్మ ఆధ్వర్యంలో కళాకారులు సంస్కృతిక ప్రచార కార్యక్రమాలను నిర్వహించారు. ప్రజా విజయోత్సవాలు ఈ నెల 19 నుంచి డిసెంబర్ 07 వరకు జిల్లాలోని మున్సిపాలి టీలు, అన్ని మండలాల్లోని ఆయా గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు మహాలక్ష్మి, ఇందిరా మహిళాశక్తి, గృహ జ్యోతి, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లపై ప్రచారం చేయనున్నారని తెలిపారు. ప్రతి రోజు మున్సిపాలిటీల్లోని ఆయా వార్డులు, మండలాల పరి ధిలోని మూడు గ్రామాల్లో తెలంగాణ సంస్కృతిక సారది : కళా బృందం ప్రదర్శనలు నిర్వహించనున్నారు.గురువారం స్థానిక ప్యారడైజ్ ఫంక్షన్ హాలులో సాయంత్రం 5 గంటలకు ప్రజాపాలన - ప్రజా విజయోత్సవాలను రాష్ట్రస్థాయి కళాకారులతో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు ప్రజా ప్రతినిధులు,జిల్లాఅధికారులు పాల్గొననున్నట్లు పేర్కొన్నారు.

పఠనాసక్తితో మెరుగైన సమాజం

- అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

విద్యార్థులు పఠనాశక్తి పెంచుకోవడం వల్ల మంచి ఆలోచన కలుగుతుందని, దీంతో మెరుగైన సమాజాన్ని ఏర్పాటు చేయవచ్చని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో భగంగా జిల్లా గ్రంథాలయ సంస్థ దగ్గర ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డీపీఓ శ్యాం సుందర్‌తో కలిసి అదనపు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ గ్రంథాలయాల బలోపేతానికి గ్రామ పంచాయతీల నుంచి వచ్చే సెస్ అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే నూతన భవన నిర్మాణ పనులు పూర్తిచేసేలా తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఇతర ప్రాంతాలలో మున్సిపాలిటీలలో గ్రంథాలయాలు అన్ని సౌకర్యాలతో కూడుకున్నవని, ఇక్కడ గ్రంథాలయ ఏర్పాటు చేస్తే అన్ని ఏర్పాట్లు ఉండేలా కృషి చేస్తామన్నారు. ప్రత్యేకంగా పాఠకులకు గదులు, రికార్డు గది , ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసేలా చూస్తామన్నారు. గతంలో గ్రంథాలయాలలో దిన పత్రికలు , నవలలు మాత్రమే ఉండేవని ప్రభుత్వ సంక్షేమ పథకాలపై తెలుసుకునే వారమని అన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు పోటీ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించేందుకు వారికి కావాల్సిన పుస్తకాలు అందుబాటులో ఉంచడం వల్ల వారు పోటీ పరీక్షలలో ఉత్తీర్ణత సాధిస్తారని , అందుకు తగిన ట్లుగా విద్యపై ఆసక్తి గల దాతలను అన్వేషించి పుస్తకాలు సమకూర్చుకోవాలని అన్నారు. విద్యార్థులు చదవడం పట్ల ఆసక్తి అలవరిస్తే వారికి మంచి ఆలోచనలు కలుగుతాయని , దాంతో సరైన నిర్ణయం తీసుకునేందుకు వీలుంటుందని అన్నారు. ప్రస్తుతం సాంకేతిక యుగంలో ఉదయం పత్రికలు చూసే ఓపిక తక్కువ అయిందని ఉదయం లేచిన దగ్గర నుంచి రాత్రి వరకు మొబైల్ ఫోన్లు వాడకం పెరిగిపోయిందన్నారు. మొబైల్ ఫోన్లను వాడవచ్చు కానీ అందులో విద్యకు సంబంధించిన సమాచారం సేకరించి చదువుకు వినియోగించుకోవాలని విద్యార్థులకు సూచించారు. చదువుతో పాటు సంస్కారం ఉండాలని సంస్కారం లేని చదువు వ్యర్థమని అన్నారు. ఇందుకు భాస్కర శతకంలోని ఒక పద్యాన్ని వినిపించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ఇటీవల నిర్వహించిన వ్యాసరచన తదితర పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, కార్యదర్శి శ్యాంసుందర్, గ్రంథాలయ కార్యదర్శి రామాంజనేయులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

22న రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ రాక

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన తరగతుల వారి పరిస్థితులను తెలుసుకోవడానికి బీసీ కమిషన్ చైర్మన్ వారి సభ్యులు ఈ నెల 22న మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉదయం 10:00 నుంచి సాయంత్రం 4:00 గంటల వరకు ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లా లోని సమస్త వెనుకబడిన తరగతుల ప్రజానీకం బీసీ కమిషన్ బృందానికి ఆయా కులాల స్థితిగతులపై తమ అభిప్రాయాలను అందజేయవలసినదిగా కోరారు. వ్యక్తులు నమోదు , నమోదు కాని సంఘాలు తమ వాదనలకు మద్దతుగా తమ వద్ద ఉన్న సమాచారం, సమర్పణలు, అభ్యర్థనలు, సలహాలు, ఆక్షేపణలను కమిషన్ ముందు హాజరై తెలియజేయవచ్చని పేర్కొన్నారు. దరఖాస్తు దారులు ధ్రువీకరణ అఫిడవిడ్ రూ.20/- నాన్ జ్యుడీషియల్ స్టాంప్ పేపర్ పై (6) పత్రాలను సమర్పించాలని సూచించారు. మరిన్ని వివరాలకు ఈ నోటిఫికేషన్ కు సంబంధించి పూర్తి సమాచారం https://www.telangana.gov.in వెబ్ సైట్ పై ప్రకటన లభ్యంగా ఉంటుందని తెలిపారు.

ఎన్యూమరేటర్లకు తలనొప్పిగా మారిన మాదాసి కురువ కులం

నవతెలంగాణ - ధరూర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల ధరూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో చేపట్టిన సర్వేలో మాదాసి కురువ కులస్తులమని సర్వేలో నమోదు చేయాలని కురువ సామాజిక వర్గం వారు ఎన్యుమారేటర్ల పై ఒత్తిడీ తెస్తున్నారని దీంతో తమకి తలనొప్పిగా మారిందని ఎన్యూమరేటర్లు ఆవేదన వ్యక్తం చేశారు. మాదాసి కురువ కులం నమోదు చేయాలంటే ఆ సర్టిఫికెట్ చూపితేనే నమోదు చేయాలని ఉన్నతాధికారులు ఎన్యూమరేటర్లకు సూచిస్తున్నారు. ఈ విషయం కురువ సామాజిక వర్గానికి చెబితే దానిని వారు పట్టించు కోకుండా ఆ సర్వేలో మాదాసి కురువమే కచ్చితంగా రాయాలని నమోదు చేసినట్టు తమకు ఫోటో కూడా కావాలని ఎన్యూమరేటర్లకు ఇబ్బందులకు గురి చేస్తు ఘర్షణకు దిగుతున్నారని పేర్కొంటున్నారు. మాదాసి కురువ అని నమోదు చేస్తే వారు ఆ సర్టిఫికెట్ ఉండాలి అది చూపండి అని ఎన్యూమరేటర్లు కోరగా.. తమ దగ్గర లేదు.. మేము మాదాసి కురువ కులస్తులం అని వారిని దబాయిస్తూ సర్వేలో నమోదు చేయాలని ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. అలా రాస్తే మా ఉద్యోగాలకి ఇబ్బంది కలుగుతుందని ఎంత నచ్చజెప్పినా వారు వినక ఎన్యూమరేటర్లతో వాగ్వాదానికి దిగుతూ వారితో ఘర్షణ పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఉన్నతాధికారులు స్పష్టమైన ఆదేశాలు ఇస్తే సర్వే చేసేందుకు ఇబ్బంది ఉండదని ఎన్యూమరేటర్లు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

ఘనంగా ప్రపంచ బాలల దినోత్సవం



నవతెలంగాణ - గట్టు

మండలంలోని మాచర్ల గ్రామం జిల్లా పరిషత్తు పాఠశాల విద్యార్థులతో తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ చిల్డ్రన్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి జీ. నర్సింహులు మాట్లాడారు . 1954 కీ ముందు అక్టోబర్ నెలలో బాలల దినోత్సవం కార్యక్రమం జరుపుకునే వారని, ఐక్యరాజ్యసమితి నిర్ణయించిన ప్రకారం ప్రపంచ బాలల దినోత్సవాన్ని మొదటిసారిగా 1954 లో నవంబర్ 20 బాలుల హక్కుల ప్రక్కగా రూపొందించిన సందర్భంగా ప్రపంచమంతట నవంబర్ 20 బాలల దినోత్సవం జరుపుకోవాలని నిర్ణయించారన్నారు. పిల్లలు తమ భావాలను సమాచారాన్ని పంచుకోవడాన్ని పరస్పర అవగాహనను పెంచుకోవడానికి ప్రోత్సహించేందుకు ఐక్యరాజ్యసమితి సర్వ ప్రతినిధి సభ బాలుల దినోత్సవానికి రూపకల్పన చేసిందన్నారు. ప్రపంచమంతటా పిల్లల సమక్షేమం ప్రోత్సహించేందుకు ఈ ప్రపంచ బాలల దినోత్సవం ముఖ్య లక్షణం18 సంవత్సరాల లోపు వయసు కలిగిన బాలలు ను పనిలో ఉంచుకోరాదని, ఒకవేళ ఉంచుకున్నట్లయితే చట్టరీత్య నేరానికి అర్హులవుతారన్నారు. దారిద్ర రేఖ దిగువన ఉన్న కుటుంబాలకు చెందిన పిల్లలను కొంతమంది ధనవంతులు పిల్లలను బానిసలుగా మార్చడం , వారి కుటుంబాల నుంచి పిల్లలను వేరు చేయడం అధిక పనిగంటలు, శ్రమ దోపిడీ గురి కావడం తో తీవ్రమైన ప్రమాదాలు అనారోగ్యాలకు గురికావడం జరుగుతుందన్నారు. అంతేకాదు పెద్ద నగరాల వీధుల్లో తమను తాము రక్షించుకోవడానికి వదిలివేయడం వలన విద్యకు బాలలు దూరం కావడం జరుగుతున్నదని, ప్రస్తుత కాలంలోబాలికలపై అత్యాచారాలు , గ్యాంగ్ రేపులు జరుగుతున్నాయని, అధిక శాతం విద్యార్థులు మొబైల్లో మీద ఆధారపడి సమయం అంత మొబైల్ తోనే గడిపే పరిస్థితి ప్రస్తుత కాలంలో కనిపి స్తుందన్నారు. దీంతో విద్యార్థులు వారు అనుకున్న లక్ష్యాన్ని సాధించుకోలేక వెనకబడిపోతున్నారన్నారు. వర్ధిల్లాలి బాలల హక్కుల దినోత్సవం వర్ధిల్లాలి, కాపాడుకుందాం బాలుల హక్కులను కాపాడుకుందాం అని విద్యార్థుల నినాదాలుతో ఊరేగింపు నిర్వహించారు.

వ్యాసరచన పోటీలతో జ్ఞాపక శక్తి పెంపొందుతోంది : ఎంఈఓ



నవతెలంగాణ - అలంపూర్

వ్యాసరచన పోటీల్లో పాల్గొనడం వల్ల విద్యార్థిని విద్యార్థులకు జ్ఞాపకశక్తిని పెంచుకునేందుకు ఉపయోగపడుతుందని మండల విద్యాధికారి ఆర్.అశోక్ కుమార్ తెలిపారు. ప్రజానాట్య మండల ఆధ్వర్యంలో కొనసాగుతున్న బాలోత్సవం - పిల్లల పండుగ కార్యక్రమంలో భాగంగా బుధవారం అలంపూర్ పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో వ్యాసరచన పోటీలను నిర్వహించారు. జూనియర్స్ (6వ, 7వ, 8వ తరగతుల)కి వాహనదారులు రోడ్డు ప్రమాదాల నివారణ అనే అంశాన్ని కేటాయించారు. సీనియర్స్ (9వ,10వ తరగతుల)కి లైంగిక వేధింపులు మహిళల భద్రత అనే అంశం పై ఈ వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీల్లో 68 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు పోటీ పరీక్షలకు ఉపయో గపడతాయన్నారు. వ్యాసరచన పోటీల్లో పాల్గొనడం వల్ల రైటింగ్ మెరుగుపడుతుందని, రచయితలుగా తయారయ్యే అవకాశం ఉందన్నారు. కొంతమంది విద్యార్థులు మాట్లాడగలుగుతారని, కొంతమంది విద్యార్థులు రాయగలుగుతారని తెలిపారు. విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయన్నారు. మొదటిరోజు జూనియర్స్ కి చిత్రలేఖనం పోటీలో భాగంగా గ్రామీణ ప్రాంతం సూచించే బొమ్మ వేయాలని, సీనియర్స్ కు మతసామరస్యాన్ని తెలిపే బొమ్మ వేయాలని పోటీ నిర్వహించినట్లు తెలిపారు. 21వ తేదీ గురువారం ఉపన్యాస పోటీలో భాగంగా జూనియర్స్ కి బడి చదువులు - విద్యార్థుల క్రమ శిక్షణ అనే అంశం, సీనియర్స్ కి సెల్ ఫోన్ - వాటి నష్టాలు, అనే అంశాల పై వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్ర మంలో జిహెచ్ఎం శ్రీనివాసులు, ఉపాధ్యా యులు శ్రీనివాసులు, వెంకటరమణ, నాగలక్ష్మి సుశీలమ్మ లోకేశ్వరమ్మ, సుశీ లమ్మ బి. మద్దిలేటి, ఈదన్న, మద్దిలేటి, గుప్తా, నాగ రాజు, లక్ష్మీకాంత్, రాజేషు, పార్వతమ్మ, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అలీ అక్బర్,ఆశన్న, కళాకారులు అయ్యప్ప, నరసింహ పాల్గొన్నారు.

బిల్లులు రాక.. సబ్ కాంట్రాక్టర్ గుండెపోటుతో మృతి

నవతెలంగాణ - జోగులంబ గద్వాల/అయిజ రూరల్

జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణానికి చెందిన సబ్ కాంట్రాక్టర్ జహీర్ గత మూడు సంవత్సరాలుగా మిషన్ భగీరథ చేసిన పనులకు బిల్లులు రాక.. పెట్టిన పెట్టుబడికి మిత్తిలు కట్టలేక.. చివరకు వావిలాల గ్రామంలో ఉన్న పది ఎకరాల పొలం ను అమ్మగా వచ్చిన డబ్బులను.. సీసీ రోడ్డు.. మైనార్టీ కమ్యూనిటీ హాల్, మిషన్ భగీరథ పనులలో డబ్బులు పెట్టగా.. నేటి వరకు ఒక రూపాయి కూడా తిరిగి రాలేదు ఆఫీసుల చుట్టూ తిరిగి తిరిగి అలసిపోయాడు.. గద్వాల కలెక్టర్ కార్యాలయం నుంచి హైదరాబాద్ వరకు.. ప్రజాప్రతినిధుల ప్రదక్షిణలు చేసిన బిల్లులు రాలేదు.. గత ప్రభుత్వ హయంలో పనులు చేసిన పనులకు.. కొత్త ప్రభుత్వం వచ్చిన బిల్లులు రాకపోవడంతో తీవ్ర మనో వేదనకు గురయ్యారని.. కుటుంబ సభ్యులు.. సన్నిహితులు వాపోతున్నారు... ప్రస్తుత ప్రజా ప్రతినిధులు అయిజ పట్టణంలో (జహీర్) తను చేసిన పనులను పరిశీ లించి బిల్లులు ఎందుకు పెండింగ్ ఉన్నాయో పరిశీలించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని.. సహృదయంతో సన్నిహితులు కోరుతున్నారు.. ఎప్పుడు చలాకీగా.. ఉంటూ పదిమందిని ఆప్యాయతతో పలకరిస్తూ ఉన్న జహీర్ ఆకస్మిక మరణాన్ని జీర్ణించు కోలేకపోతున్నారు . ప్రజా ప్రతినిధులు జహీర్ కు న్యాయం చేయకపోయినా పర్లేదు... కనీసం మానవతా దృక్పథంతో ఆలోచించి... కుటుంబానికి న్యాయం చేసే దిశగా ప్రయత్నం చేయాలని ప్రజలు కోరుతున్నారు.